


PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

# ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO




ANDHRA PATRIKA - Regd. No. H/HD 221—Licenced to Post without Prepayment - హైదరాబాదు — ఆదివారం — 30-1-83 — సంపుటం : 69 — సంచిక : 295 — పుటలు : 10 — వెల : 60 పైసలు - ★ HYDERABAD EDITION

# విజయభాస్కరరెడ్డి సహా 7 గురికి కేంద్రంలో మంత్రి పదవులు

## కేదార్ పాండే, మరో 8 మందికి ఉద్వాసన: 2 రోజుల్లో మరికొన్ని మార్పులకు అవకాశం

శ్రీ బూటాసింగ్

న్యూఢిల్లీ, జనవరి 29:

ప్రధాని శ్రీమతి గాంధి నేడు తమ మంత్రివర్గాన్ని పునర్నిర్మించారు. కేబినెట్ హోదాలో ఇరిగేషన్ మంత్రిగావున్న శ్రీ కేదార్ పాండేను, మరో 8 మంది మంత్రులను ఆమె తమ మంత్రివర్గంనుండి తొలగించారు.

కొత్తగా ఇద్దరిని - ఆంధ్రప్రదేశ్ - మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కరరెడ్డిని, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. సింగ్‌ను కేబినెట్ హోదా మంత్రులుగాను, ఐదుగురిని సహాయ మంత్రులుగాను మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

కొందరు సీనియర్ కేబినెట్ మంత్రులు త్వరలో రాజీనామా చేస్తారని, వచ్చే రెండు మూడు రోజులలో మంత్రివర్గంలో మరికొన్ని మార్పులు ప్రకటింపబడుతాయని తెలుస్తోంది.

శ్రీమతి గాంధి 1980 లో ప్రధాని పదవిని చేబట్టినప్పటినుండి తమ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించడం యిది 8 వ సారి.

కొన్ని కారణాలవల్ల శ్రీమతి గాంధి నేడు తమ మంత్రివర్గాన్ని పూర్తిగా పునర్నిర్మించలేకపోయారని భావించబడుతోంది.

శ్రీ సీతారాం కేసరి ఇటీవలనే మంత్రి పదవికి రాజీనామా యిచ్చారు. ఆయన ఎ. ఐ. సి. సి. (ఐ) కోశాధికారిగా కొనసాగుతున్నారు.

నేటి మార్పులతో మంత్రివర్గంలో సభ్యుల సంఖ్య 61నుండి 59 కి తగ్గింది.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. సింగ్, ఇంతవరకు సహాయమంత్రిగావున్న శ్రీ బూటా సింగ్ కాబినెట్ మంత్రులుగాను, మరో 9 మంది సహాయ మంత్రులుగాను నేడు రాష్ట్రపతి భవనంలో ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి చేత రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ మొట్ట మొదట ప్రమాణస్వీకారం చేయించారు.

శ్రీయుతులు విఠల్‌గాడిగీ, ఉండ శేఖర్‌సింగ్, హరనాథ్‌మిశ్రా, రాంనివాస్‌మిర్ధా, కె. పి. సింగ్‌దేవ్, భరతవీర్, తల్పనాథరాయ్, ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, కల్పనాథ్‌రాయ్ గార్లకు ప్రోత్సాహకరంగా వారిని సహాయ మంత్రులుగా ప్రమోట్ చేయడం జరిగింది.

కొత్తగా సహాయమంత్రులుగా తీసుకోబడిన వారిలో శ్రీ మిర్ధా ఇరిగేషన్ శాఖను, శ్రీ హరినాథ్‌మిశ్రా గ్రామీణాభివృద్ధి శాఖను స్వతంత్రంగా నిర్వహిస్తారు.

అంధ్రప్రదేశ్, కర్నాటక అసెంబ్లీల ఎన్నికలలో ఇం.కాం. ఘోర పరాజయాన్ని పొందిన దరిమిలా శ్రీ కేసీతారాం కేసరి సంస్థాగత పనికే తమ పూర్తి కాలాన్ని వినియోగిస్తామంటూ సహాయ మంత్రి పదవికి రాజీనామా యిచ్చారు. దాంతో ప్రభుత్వంలోను, పార్టీ వ్యవస్థలోను మార్పులు వుంటాయని సూచనగా తెలిసింది.

శ్రీ సీతారాం కేసరి ఇటీవల తమ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన కొత్తగానైన, రవాణా శాఖల మంత్రిగా పనిచేశారు.

శ్రీ ఎస్. ఎం. కృష్ణకూడా సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

కేబినెట్ మంత్రి శ్రీ కె. విజయ భాస్కరరెడ్డికి యివ్వబడిన పోర్టుపోలియో లేని మంత్రి పదవి చాలా ఏళ్ళ తరువాత యిప్పుడు పునరుద్ధరింపబడింది.

అసియా క్రీడల పోటీలను విజయవంతంగా నిర్వహించిన శ్రీ బూటా సింగ్ సహాయమంత్రి పదవినుండి కేబినెట్ హోదా మంత్రిపదవికి ప్రమోట్ చేయడం జరిగింది.

శ్రీ కె. పి. సింగ్‌దేవ్, శ్రీ కల్పనాథ్‌రాయ్‌ల హోదా పెంచబడింది.

ఇప్పుడు మంత్రివర్గంలో కొత్తగా చేరినవారు: శ్రీయుతులు విజయభాస్కరరెడ్డి, వి. పి. సింగ్, విఠల్ గాడ్గిల్, చంద్రశేఖర్‌సింగ్, హరినాథ్ మిశ్రా, రామ్‌నివాస్ మీర్ధా, ఎస్. ఎం. కృష్ణ.

వీరిలో మొదటి ఇద్దరు కేబినెట్ మంత్రులు, తక్కిన ఐదుగురు సహాయ మంత్రులు. శ్రీ మీర్ధా, మహ్మద్ ఆరిఫ్ కొంతకాలంక్రితం మంత్రులుగా పని చేశారు.

మంత్రివర్గం నుండి తొలగింపబడినవారు: కేబినెట్ మంత్రి శ్రీ కేదార్ పాండే, సహాయమంత్రులు శ్రీయుతులు సి. పి. ఎన్. సింగ్, విక్రమ్ మహాజన్, దాలెశ్వర్‌రామ్, ఆర్. వి. స్వామినాథన్, సీతారామ్ కేసరి. ఉప మంత్రులు శ్రీయుతులు క్రిష్ మోహన్ మహంతి, గిర్ ధార్ గోమాంగో, కుమారి కమలకుమారి.

శ్రీ సి. పి. ఎన్. సింగ్, కుమారి కమలకుమారి మంత్రివర్గం నుండి వైదొలగిన విషయం రాష్ట్ర అధికార రీత్యా తెలియజేయబడింది.

అసాధారణ ఇంధన పనరులశాఖ సహాయమంత్రి శ్రీ సి. పి. ఎన్. సింగ్ నేటి రాత్రి సమర్పించిన రాజీనామా లేఖను ప్రధాని శ్రీమతి గాంధి రాష్ట్రపతి ఆమోదార్థం పంపారు.

శ్రీ సింగ్, రాజీనామా చేసిన యితర కేంద్రమంత్రులు, త్వరలోనే తొలగింపబడనున్న మరికొందరు మంత్రులు పార్టీకి సంబంధించిన ముఖ్యమైన పనులను చేపట్టవచ్చునని తెలుస్తోంది.

యువజనులు, పరిభావంతులైన నలుగురు ఉపమంత్రులు శ్రీయుతులు కె. పి. సింగ్‌దేవ్, భరతవీర్, ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, కల్పనాథ్‌రాయ్ గార్లకు ప్రోత్సాహకరంగా వారిని సహాయ మంత్రులుగా ప్రమోట్ చేయడం జరిగింది.

కొత్తగా సహాయమంత్రులుగా తీసుకోబడిన వారిలో శ్రీ మిర్ధా ఇరిగేషన్ శాఖను, శ్రీ హరినాథ్‌మిశ్రా గ్రామీణాభివృద్ధి శాఖను స్వతంత్రంగా నిర్వహిస్తారు.

అంధ్రప్రదేశ్, కర్నాటక అసెంబ్లీల ఎన్నికలలో ఇం.కాం. ఘోర పరాజయాన్ని పొందిన దరిమిలా శ్రీ సీతారాం కేసరి సంస్థాగత పనికే తమ పూర్తి కాలాన్ని వినియోగిస్తామంటూ సహాయ మంత్రి పదవికి రాజీనామా యిచ్చారు. దాంతో ప్రభుత్వంలోను, పార్టీ వ్యవస్థలోను మార్పులు వుంటాయని సూచనగా తెలిసింది.

శ్రీ సీతారామ్ కేసరి ఇటీవల తమ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన కొత్తగానైన, రవాణా శాఖల మంత్రిగా పనిచేశారు.

## విజయభాస్కరరెడ్డికి ముఖ్యమంత్రి అభినందనలు

హైదరాబాద్, జనవరి 29:

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కేంద్రంలో కాబినెట్ మంత్రిగా నియమితులయిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డికి అభినందన సందేశం పంపారు.

## తెలుగుదేశంలో చేరిక

హైదరాబాద్, జనవరి 29:

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ మాజీ సభ్యులు శ్రీ టి. వి. నారాయణ తెలుగుదేశంలో చేరారు. ఆయన భార్య శ్రీమతి పద్మాలక్ష్మి ఇదివరకే ఆ పార్టీలో సభ్యురాలుగా ఉన్నారు.

హైదరాబాద్, జనవరి 29:

హైదరాబాదు నగర కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీయుతులు ఎ. రమేష్‌బాబు, ఇ. మహాంకాళి, కార్యదర్శి శ్రీ తాకూర్ హృదయనాథ్ తమ పదవులకు రాజీనామా ఇచ్చారు.

## కీలక శాఖల జోలికి పోకుండా ఇతర మంత్రుల శాఖలలో మార్పులు

న్యూఢిల్లీ, జనవరి 29:

ప్రధాని శ్రీమతి గాంధి పునర్నిర్మించబడిన తమ మంత్రివర్గం సభ్యులశాఖలను కూడా మార్చారు.

అయితే రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక, దేశీయాంగ, రైల్వేలు, ప్రణాళికం వంటి కీలకమైన శాఖల జోలికి ఆమె పోలేదు.

వాణిజ్యశాఖ మాజీ సహాయమంత్రి శ్రీ వి. పి. సింగ్ యిప్పుడు అదే శాఖను నిర్వహిస్తారు.

ఇదివరకు శ్రీ భీష్మ నారాయణసింగ్ అధ్యక్షంలో వుండిన పర్యావరణ, గృహ నిర్మాణ శాఖలను యిప్పుడు శ్రీ బూటా సింగ్ నిర్వహిస్తారు. పార్లమెంటరీ వ్యవహారాలు, క్రీడల శాఖలు కూడా శ్రీ బూటాసింగ్ ఆధ్వర్యంలోనే వుంటాయి.

శ్రీ భీష్మనారాయణ్ సింగ్ పౌరవరవరాలు, పన్నుల శాఖలను నిర్వహిస్తారు.

ఇంతకుముందు స్వతంత్రంగా వాణిజ్యశాఖను నిర్వహిస్తుండిన శ్రీ శివరాజ్ ఎస్. పాటిల్ యిప్పుడు సైన్సు, టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, సాగర సంపద అభివృద్ధిశాఖలను నిర్వహిస్తారు. వీటిని యిదివరకు ప్రధానమంత్రి నిర్వహిస్తుండేవారు.

రక్షణోత్పత్తుల శాఖ మాజీ మంత్రి శ్రీ విఠల్ గాడ్గిల్ యిప్పుడు కమ్యూనికేషన్స్‌శాఖ సహాయమంత్రిగా వ్యవహరిస్తారు.

శ్రీ యోగీంద్ర మక్వానా వ్యవసాయ శాఖను నిర్వహిస్తారు.

సహాయమంత్రి శ్రీ విక్రమ్ మహాజన్‌స్థానే శ్రీ చంద్రశేఖర్ సింగ్ ఇంధనశాఖను నిర్వహిస్తారు. శ్రీ రాంనివాస్ మీర్ధా ఇరిగేషన్ శాఖను స్వతంత్రంగా నిర్వహిస్తారు. ఈ శాఖ యిదివరకు కేబినెట్‌మంత్రి అధ్యక్షంలో వుండేది.

సహాయమంత్రిగా ప్రమోట్ అయిన శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ యిప్పుడు వ్యవసాయ శాఖలో పనిచేస్తారు.

శ్రీ తివారీ అధ్యక్షంలో వున్న పరిశ్రమల మంత్రిత్వశాఖలో యిప్పుడు ముగ్గురు సహాయ మంత్రులు (మంత్రులు—శాఖలు రేపు పేజీలో)

భద్ర సింగ్, శ్రీ ఎస్. ఎ. కృష్ణ పని చేస్తారు.

శ్రీ కె. పి. సింగ్ దేవ్ (రక్షణ) శ్రీ దరమ్‌వీర్ (కార్మిక) తమ పేరు కలిగి శాఖలనే సహాయ మంత్రులుగా నిర్వహిస్తారు.

శ్రీ హరినాథమిశ్రా గ్రామీణాభివృద్ధి శాఖను స్వతంత్రంగా నిర్వహిస్తారు.

ఇరిగేషన్‌శాఖలో సహాయ మంత్రి శ్రీ జియా ఉల్ రహ్మాన్‌కు బదిలీ, రవాణా మంత్రిత్వ శాఖకు మార్చారు.

శ్రీ గార్గి శంకర్ మిశ్రాను ఇంధన శాఖనుండి పెట్రోలియం శాఖకు మార్చారు.

శ్రీమతి మోహినా కిజ్వాయ్ వి కార్మిక, పునరావాస శాఖనుండి ఆరోగ్య మంత్రిత్వ శాఖకు మార్చారు.

సమాచార, ప్రసార శాఖలను స్వతంత్రంగా నిర్వహిస్తుండిన శ్రీ పాల్వేకు శ్రీ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ స్థానే శ్రీ మల్లికార్జున్ సహాయంగా పని చేస్తారు.

నిన్నెవరూ ఎమ్మెల్లే అనుకోవడం లేదా? అయితే పంచె, లాల్చీ వేసుకో! తెలుగు వాడిలాగా....

## దండావతే వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 29:

కేంద్ర మంత్రి వర్గంలో మంత్రి మార్పులను గూర్చి పార్లమెంటులో జనతాపార్టీ నాయకుడు శ్రీ మధు దండావతే మాట్లాడుతూ, చేతులలో కర్రలు కలిసి తిరిగి వచ్చినట్లు ఉంది కాని, వ్యవస్థలో మార్పులేమీలేవని అన్నారు.

పైపై మార్పులవల్ల కలిగే ప్రయోజనం ఏమీ కనబడదని, ఆంధ్ర పరిణామాన్ని, ఆ రాష్ట్రంలో విపరీతమైన పరిణామాలు కేంద్రంలో మంత్రి పదవులు పొందటం వల్ల ఇక్కడ కూడా అటువంటి అస్థిరీయతను తన్న కేంద్ర మంత్రివర్గంలోని మార్పులు ఇక్కడ కాంగ్రెసీయవర్గాలలో రకరకాలయిన భావాలను రేకెత్తించింది. కొత్త మంత్రులు అంతా ఉన్నత వర్గాలను చెందినవారు, చదువుకున్నవారనడం వల్ల, స్వాతంత్ర్యానంతర రాజకీయాల్లో వారు పెరగటంవల్ల వారికి ప్రజలతో ఎక్కువ సంబంధంలేదని, వారిని ప్రధానాంశంగా పట్టించడంద్వారా వీళ్ళేదని కొందరు అంటున్నారు, ఇందులో మాజీముఖ్యమంత్రి శ్రీహరిదేవ్‌మిశ్రా, శ్రీయుతులు కేశర్‌సింగ్‌లను మాత్రం ప్రజలలో [illegible] వుంటారు.

## అత్యాచారాలకు గురైన హరిజన గిరిజనులకు ఆర్థిక సహాయం

హైదరాబాదు, జనవరి 29:

సాధారణంగా ఇతరకులాలవారివల్ల అత్యాచారాలకు గురైన హరిజనులు, గిరిజనుల కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదేశాలు జారీచేసింది.

ప్రాణ నష్టంగాని, శాశ్వత అంగవైకల్యం కల్గినవారి కుటుంబాలకు లేదా వారిపై ఆధారపడినవారికి, రు. 10,000 మొత్తాన్ని ఆర్థిక సహాయంగా అందజేస్తారు. అయితే ప్రాణనష్టాన్ని గాని, శాశ్వత అంగ వైకల్యాన్నిగాని నివారించలేకపోతే ప్రభుత్వం తక్కువకాని ప్రభుత్వ వైద్యుడు, పట్టణం మేజిస్ట్రేటుతో సమీక్షించి ఆర్థిక సహాయం అందజేస్తారు.

అత్యాచారాలలో బాధితులుగా అంగవైకల్యానికి గురైన వారికి రు. 2,000 వరకు ఆర్థిక సహాయం అందజేస్తారు.

తీవ్రంగా గాయపడటం, కుట్టు గాయాలు తగిలిన వారికి రు. 1,000 వరకు సహాయం అందజేస్తారు.

అత్యాచారాలు జరిగినప్పుడు ఇప్పుడు పూర్తిగా నష్టపోయినట్లయితే రు. 1000 వరకు సహాయాన్ని అందజేస్తారు. ఇప్పుడు పూర్తిగా నష్టపోయినట్లయితే [illegible] వరకు సహాయం అందజేస్తారు. ఈ సహాయం [illegible] ఆర్థిక సహాయం అందజేస్తారు. ఈ సహాయం [illegible] ఎస్. సి. మరియు ఎస్. టి. కుటుంబాలకు మాత్రమే అందజేస్తారు.

ఈ సహాయాన్ని [illegible] ఆర్థిక సహాయం అందజేస్తారు. ఈ సహాయాన్ని [illegible] ఆర్థిక సహాయం అందజేస్తారు. ఈ సహాయాన్ని [illegible] ఆర్థిక సహాయం అందజేస్తారు.

## జనతా నాయకుడు పీలూమోడీ హఠాన్మరణం

న్యూఢిల్లీ, జనవరి 29:

పార్లమెంటు సభ్యుడు శ్రీ పీలూ మోడీ ఈ రోజు ఉదయం గుండెపోటు వలితంగా మరణించారు.

శ్రీ మోడీ నిద్రలో మరణించినట్లు ఆయన కార్యదర్శి తెల్పారు.

1978 ఏప్రిల్‌లో శ్రీ మోడీ రాజ్యసభకు ఎన్నికయ్యారు. అంతకు ముందు రెండుసార్లు 1967లో ఒకసారి 1971లో మరొకసారి ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు ఆయనకు భార్య ఉన్నది.

శ్రీ మోడీ వృత్తిరీత్యా వాస్తుశిల్పి. జనతా పార్టీ ఆవరణలో ఆయన కీలకమైన భూమికను నిర్వహించారు.

స్థూలకాయుడైన శ్రీ మోడీ ఎప్పుడూ సరదాగా జోకులు విసురుతూ నవ్వుతూ నవ్విస్తూ ఉండేవారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుండి వాస్తు శిల్పంలో ఆయన మాస్టర్స్ డిగ్రీ తీసుకున్నారు. ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ భాషలలో ప్రచురింపబడే వారపత్రిక "మార్చ్ ఆఫ్ ది నేషన్"కు ఆయన సంపాదకత్వం కూడా వహించారు.

ఈ రోజు ఉదయం 9 గంటల ప్రాంతంలో శ్రీ పీలూమోడీ భార్య ఆయన పడకగదిలోకి వెళ్ళినప్పుడు ఆయన చనిపోయివున్నట్టు చూచారు.

అయితే ఆయన నిన్నరాత్రి 2.30 గంటలకే మరణించివుంటారని వైద్యులు భావిస్తున్నారు.

శ్రీ మోడీ సోదరుడు యీ రోజు సాయంత్రం కలకత్తానుండి ఇక్కడికి వచ్చారు, అంత్యక్రియలు రేపు జరుగుతాయి.

ఆయన మరణవార్త తెలియగానే రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్, విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి, శ్రీ లాల్‌కృష్ణ అడ్వాణీ తదితరు అనేకమంది రాజకీయ నాయకులు, పార్లమెంటు సభ్యులు ఆయన ఇంటికివెళ్ళి శ్రీమతి మోడీని పరామర్శించారు.

శ్రీ మోడీ సర్ హోమీమోడీ కుమారుడు. ఆయన సోదరుడు శ్రీ రస్సీ మోడీ టాటా కంపెనీలో డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

శ్రీ పీలూ మోడీ 1926 వ సం॥ నవంబరు 15న బొంబాయిలో జన్మించారు. డెహ్రాడూన్‌లోని డూన్ స్కూలులో, తర్వాత బొంబాయిలోని సర్ జె. జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో, ఆ తర్వాత కాలిఫోర్నియా యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో చదువుకున్నారు.

వాస్తుశిల్పిగా శ్రీ పీలూ మోడీ ప్రసిద్ధులు. భారత దేశంలో, పాకిస్తాన్‌లో అనేక నిర్మాణాలకు ఆయన వాస్తుశిల్పిగా వ్యవహరించారు. ఆయన భార్య వీణ ఇంటీరియర్ డెకరేటర్ (గృహ అలంకరణ విద్వాంసురాలు).

శ్రీ పీలూ మోడీ 1972-74 మధ్య స్వతంత్ర పార్టీ అధ్యక్షునిగా వున్నారు. 1974-76 మధ్య భారతీయ లోక్‌దళ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1967 నుంచి 72 వరకూ ఆయన లోక్‌సభ సభ్యులు, 1978 సం॥లో రాజ్యసభకు ఎన్నికైనారు.

ఎమర్జన్సీలో శ్రీ మోడీ "మిసా" క్రింద అరెస్టయి 16 నెలలు జైలులో గడిపారు.

శ్రీ మోడీ హాస్య ప్రియత్వం అందరినీ ఆలరించేది. బాలా లావుగా వుండే శ్రీ మోడీ తనపై తానే జోకులు వేసుకునేవారు. పార్లమెంటులో స్థూలకాయుడైన సభ్యులతో ఒక ఫీమేల్ క్లబ్ నెలకొల్పారు.

కొందరు ప్రతిపక్ష సభ్యులు సి. ఐ. ఎ. కి ఏజెంట్లుగా పని చేస్తున్నారని శ్రీమతి గాంధి ఒకసారి ఆరోపించగా, ఆ మధ్యనాడే ఆయన "నేను సి. ఐ. ఏ. కి ఏజెంటునని" అంటూ ఒక వాక్యం తగిలించుకుని రాజ్యసభలో అడుగుపెట్టారు.

శ్రీ మోడీ దంపతులకు పిల్లలు లేరు. పెంచుడు బిడ్డలనే పిల్లలుగా చూచుకునేవారు.

శ్రీ మోడీకి పాకిస్తాన్ ప్రధాని కె. కె. భుట్టోతో మంచి స్నేహం వుండేది. సిమ్లా సమావేశానికి ఆయన దోహదం చేశారు. భుట్టో హయాంలో ఆయన అనేక సార్లు పాకిస్తాన్ సందర్శించారు. "జుల్ఫీ మై ఫ్రెండ్" అంటూ ఒక పుస్తకం కూడా వ్రాశారు.

### రాష్ట్రపతి శ్రద్ధాంజలి

రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ శ్రీ పీలూ మోడీ ఇంటికి వెళ్లి ఆయన భార్యకు తన సానుభూతి సందేశాలను తెలియజేశారు.

రాష్ట్రపతి శ్రీ పీలూ మోడీ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచారు. శ్రీ మోడీ ఎన్ని గంటలకు పోయారని, ఆయన చనిపోకముందు వైద్యులెవరైనా వచ్చి మందులిచ్చారా అని రాష్ట్రపతి మోడీ ఇల్లోని వారిని అడిగి తెలుసుకున్నారు.

శ్రీ మోడీ విశిష్టమైన వ్యక్తిత్వం కలవారని, ఆయన ఎప్పుడు సరదాగా నవ్వుతూ ఉండేవారని రాష్ట్రపతి అన్నారు.

ఉప రాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా కూడా శ్రీ మోడీ ఇంటికి వెళ్ళి, ఆయన భార్యను పరామర్శించారు.

### పి.వి.ప్రభృతుల సంతాపం

శ్రీ పీలూమోడీ "విషాద మరణం" పట్ల విదేశాంగమంత్రి శ్రీ నరసింహారావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

శ్రీ రావు సంతాప సందేశంలో ఇలా ఉన్నది. "ఆయన లేకపోవడం పార్లమెంటులో మాకు ఎంతో విరితిగా వుంటుంది. ఆయన దగుర్తులు, మంచితనమను మాకెంతో ఇష్టం. ఆయన లాంటి వ్యక్తులు అట్టేమంది ఉండరు. అనేకవిధాలుగా ఆయన అరుదయిన వ్యక్తి".

దేశాయంగమంత్రి శ్రీ పి. సి. సేథి తన దిగ్భ్రాంతిని వ్యక్తంచేస్తూ, శ్రీ మోడీ సమర్థుడయిన పార్లమెంటేరియన్, మంచిమిత్రుడు అన్నారు. దేశం ప్రతిభాశాలి అయిన ఒక నాయకుడిని కోల్పోయిందని ఆయన జోహార్లర్పించారు.

కేంద్ర విద్య, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి పీలా కొల్ సంతాప సందేశం ఇస్తూ, శ్రీ పీలూమోడీ మృతితో దేశం సమర్థుడైన, చలాకీగా ఉండే పార్లమెంటేరియన్‌ను పోగొట్టుకున్నదని, రాజ్యసభకు ఆయనలేని లోటు బాగా కనబడుతుందని అన్నారు.

విద్య, సాంస్కృతిక, సాంఘిక శాఖల మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంతాప సంప్రదింపుల సంఘం నేరిక్కడ సమావేశమైంది. శ్రీ మోడీ జ్ఞాపకార్థం ఒక నిమిషం మౌనం పాటించాక సమావేశం వాయిదా పడింది.

ప్రణాళికాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ శ్రీ మోడీ భార్య శ్రీమతి వీణా మోడీకి సంతాప సందేశాన్ని పంపుతూ, శ్రీ మోడీ పేరెన్నికగన్న వాస్తు శాస్త్రజ్ఞుడు, సమర్థుడు, ఇతరులను సరదాగా నవ్వించే పార్లమెంటేరియన్ అన్నారు.

పార్లమెంటులో జనతాపార్టీ నాయకుడు ప్రొఫెసరు మధుదండావతే శ్రీ పీలూ మోడీకి జోహార్లు అర్పిస్తూ, పీలూమోడీ ఉదారుడైన ప్రజాస్వామ్యవాది, మానవతావాది, తనపై తాను జోకులు వేసుకుని, ప్రపంచాన్ని చూసి నవ్వుకోగల్గిన వక్తి, తన నవ్వులను బదులుపెట్టని కన్నీరు కార్చమని ప్రపంచాన్ని వదిలి వెళ్ళిపోయారని అన్నారు.

### జె పాల్ సంతాపం

శ్రీ పీలూమోడీ మృతివల్ల జనతా పార్టీ గొప్పనాయకుణ్ణి, దేశం గొప్ప పార్లమెంటేరియన్‌ను కోల్పోయాయని రాష్ట్ర జనతానాయకుడు శ్రీ యస్. జైపాల్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన సృజనాత్మకమైన చిత్తశుద్ధిగల రాజకీయ నాయకుడని శ్రీ రెడ్డి ఒక సంతాప సందేశంలో చెప్పారు.

## ఈ 31 న మహారాష్ట్ర నాయకుని ఎన్నిక: పోటీ తప్పని పరిస్థితి

బొంబాయి, జనవరి 29

మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఏగా ఇం. కాం. కానసనబా పక్షం భవితవ్యానికి ఈనెల 31న పోటీ తప్పనిసరిగా కనిపిస్తోంది. ఇందుకు కారణము ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి పనుబట్టి బాయుబుణ్ణి ఎన్నుకోవాలని ఇం.కాం లోని అసమ్మతి వర్గం వారు పట్టుబట్టడమే.

సిమెంట్ కుంభకోణం కేసులో బొంబాయి హైకోర్టు తీర్పు అనంతరం గత జనవరిలో ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకున్న శ్రీ అంతూలేకు పి. ఎల్. పి. నాయకత్వానికి పోటీ చేయమని నచ్చజెప్పుతామని అసమ్మతివర్గం ప్రకటించారు. రెండు రోజులక్రితం శ్రీ త్రిపాఠి కలుసుకున్న శ్రీ అంతూలే నేటి రాత్రి ఢిల్లీ నుండి బొంబాయికి తిరిగి వచ్చారు.

శ్రీ అంతూలే నేడు ప్రధాని శ్రీమతి గాంధిని శ్రీయుతులు పి. వి. నరసింహారావు, ఆర్. వెంకట్రామన్, ప్రణబ్ ముఖర్జీలతో కలుసుకున్నారు.

ఇది యిలా వుండగా ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ భోస్లే సహా 52 మంది కాంగ్రెసు (ఐ) శాసన సభ్యులు, అయన మంత్రివర్గ సహచరులు 19 మంది విడుదల చేసిన ఒక ప్రకటనలో పి.ఎల్.పి. నాయకుని పేరును సూచించడంపిందిగా ప్రధాని శ్రీమతి గాంధిని కోరారు.

ఈ ప్రకటనను సి. ఎల్. పి. సమావేశానికి వస్తున్న ఏ.ఐ.సి.సి. పరిశీలకుడికు సమర్పిస్తామని మంత్రి శ్రీ టి. జి. దేశ్‌ముఖ్ చెప్పారు

అయితే ఈ ప్రకటనపట్ల అసమ్మతి వర్గంవారు తీవ్ర అసంతృప్తిని తెలిపారు. నాయకుని ఎన్నికలో హైకమాండ్ ప్రమేయం పెట్టుకోదని శ్రీ త్రిపాఠి స్పష్టం చేశారని, అయినా ముఖ్యమంత్రి పదవీయులు ఈ ప్రకటన చేయడం పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రోత్సహిస్తుందని వారన్నారు.

సి. ఎల్. పి. సభ్యుడు కాని వ్యక్తి నాయకుడు కావడాన్ని తాము వ్యతిరేకిస్తామని అసమ్మతి వర్గీయులలో కొందరు ఒక ప్రకటనలో తెలిపారు.

1978 లో శ్రీమతి గాంధి కష్టాలలో వున్నప్పుడు విధేయుడుగా లేని వసంత్ దాదా పాటిల్‌ను 1983 లో అమెరికా విదేయుడుగా పుండ బాలిదని. గమక నూతన నాయకుని ఎన్నికకు "విధేయత" కూడా ప్రామాణిక కావాలని వారు అన్నారు.

శ్రీ వసంత దాదా పాటిల్ పై ఎం. ఎల్. ఎ, ఎవరూ పోటీచేయకపోతేలాము పోటీ చేస్తామని ఎం. పి. శ్రీ యశ్వంత్ రావు మొహితే ప్రకటించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి వారసుణ్ణి పై నుండి హైకమాండ్ విధించబోవడంలేదని, నూతన నాయకుని నియామకానికి శ్రీమతి గాంధికి అధికారమిస్తూ సి. ఎల్. పి. తీర్మానించినా అందుకు అసమ్మతి అంగీకరించదని శ్రీ కమలాపతి త్రిపాఠి ఢిల్లీలో స్పష్టం చేశారు. దోసలే వారసుణ్ణి నిర్ణయించడం వలసిందే సి ఎల్. పి యే నన్నారు.

క్రమశిక్షణా రాహిత్యాన్ని క్షమించేది లేదని, కాంగ్రెసు వాదులు కష్టనష్టాలుంటే వాటినిని తొలగించుకోవలసిందేనని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

### ప్రజా పనుల (ఆర్ అండ్ బి) డిపార్టుమెంట్

సూపరింటెండింగ్ ఇంజనీరు [ఆర్ అండ్ బి]

సర్కిల్ వారి కార్యాలయం, కరీంనగర్.

టిటి టెండరు నోటీసు నం. 35/82-83 — తేది : 22-12-82 నకు

### సవరణ నం-1

పై టెండరు నోటీసువకు దరిమిలా ఈ క్రింది సవరణ జారీ చేయడమైనది. క్రమ సంఖ్య 1 వద్ద గల దానిని ఈ క్రింది విధంగా చదువుకోవలెను.

1. ఆదిలాబాదు జిల్లాలో హైదరాబాదు – కరీంనగర్ – చందా రోడ్‌ను మంచిరియాల్ వరకు కి. మీ. 221/0 నుండి 252/0 వరకు అభివృద్ధి పర్చుట. (రివిస్ కి. మీ. 244/0 నుండి 248/0 కు బదులుగా కి. మీ. 240/0 నుండి 244/0 వరకు)

2 రామగుండం మరియు బెల్లంపల్లి మధ్య రివిస్ కి. మీ. 4/0 నుండి 6/0 వరకు గల కోల్‌బెల్ట్ రోడ్ పార్శ్వగు (దీనికి కరీంనగర్ జిల్లాకు బదులు ఆదిలాబాదు జిల్లాగా చదువుకోవలెను)

ఇతర నియమ నిబంధనలు మామూలు లెక్క యథాతథంగా వుండును.

[సం] వి. సి. హెచ్. లక్ష్మీనారాయణ, బి. ఇ.

సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి),

DIPR No. 16/Ad/C2./83 కరీంనగర్ సర్కిల్, కరీంనగర్.

---

## ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

### రామగుండం కాలరీస్

### ప్రకటన

| | |
|---|---|
| 1) శ్రీ యస్ నటరాజ్ బోరింగ్ మజ్దూర్, ప్రొస్పెక్టింగ్ డిపార్ట్‌మెంట్, పోస్టు : ఎరువాడి, జిల్లా : తిరునెల్వేలి, తమిళనాడు. | నేటికి పోజరు కాని తేది 7—8—1981 |
| 2) శ్రీ నయ్యది జాని, బోరింగ్ మజ్దూర్, ప్రొస్పెక్టింగ్ డిపార్ట్‌మెంట్, కొత్తగూడెం. | 12—3—1982 |
| 3) శ్రీ బి. యం. యం. మాలవ్య, బోరింగ్ మజ్దూర్, ప్రొస్పెక్టింగ్ డిపార్ట్‌మెంట్, పోస్టు : అసిఫాబాదు. జి : అసిఫాబాదు. | 16-4-1982 |

ఈ క్రింది పేర్కొనబడిన అభియోగము మీపై మోపబడినది.

మీరు మీ పేరునకు ఎదురుగా తెలుపబడిన తేదినుండి, మంజూరు అయిన సెలవు కాని, పై అధికారుల నుండి పూర్వానుమతి గాని లేకుండా వరుసగా పని రోజుల నుండి పనికి హాజరుగుట లేదు. ఇది కంపెనీ నియమ నిబంధనావళి 16 (16) ప్రకారము నేరముగా పరిగణింపబడును. ఈ నేరమును మిమ్ము లను పని నుండి ఎందుకు తీసివేయకూడదో ఈ ప్రకటన చేసిన మూడు దినముల లోపల లిఖిత పూర్వకమైన సంజాయిషీ యివ్వవలసిందిగా కోరడ మయినది.

తేది 11-2-1983 న సాయంకాలం 5 గంటలకు ప్రొస్పెక్టింగ్ డిపార్ట్‌మెంట్ ఆఫీసు నందు పర్సనల్ ఆఫీసర్ గారికి పై పేర్కొనబడిన అభియోగముపై జరుపబడు విచారణకు మీరు హాజరు అయి, ఎందులకు మిమ్మును కంపెనీ పనిలో నుండి తీసివేయకూడదో తెలుపుకొనగలరు.

సకాలములో మీరు లిఖిత పూర్వకమైన సంజాయిషీ ఇవ్వకున్నప్పటికీ సకాలములో విచారణకు హాజరు కాకున్నప్పటికీ మా దగ్గర వున్న సాక్ష్యాధారము లతో విచారణ జరిపి మీపై తగు చర్య తీసుకొనబడును.

డిప్యూటీ సూపరింటెండెంట్, జ్యూలజిస్టు,

ప్రొస్పెక్టింగ్ డిపార్ట్‌మెంట్,

గోదావరి ఖని.

SCC/GDK/Advt/16/82-83

---

## VISAKHAPATNAM STEEL PROJECT

(A GOVT. OF INDIA UNDERTAKING)

APSRTC COMPLEX

VISAKHAPATNAM-530 020

ANDHRA PRADESH

CABLE: UBEAM TELEX No. 0493—334 284

### టెండరు నోటీసు

ప్రాజక్టు సైటు పనివారంలో గల మా స్టీల్ టౌన్ షిప్ టౌన్కు రవ్వన్ సెక్టర్, సెక్టర్-1 నందు గల మా షాపింగ్ కాంప్లెక్స్ నందు ఈ క్రింద తెలుపబడిన షాపులను నడుపుటకై అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) కూరగాయల షాపు – పండ్లతో సహా (2) మాంసం షాపు (అన్ని రకాలు) (3) కిరాణా షాపు స్ట్రీలు మరియు పురుషుల హెయిర్ డ్రెస్సింగ్‌తో సహా (4) బట్టల షాపు & రెడీమేడ్ దుస్తుల – టైలరింగ్‌తో సహా (5) లాండ్రీ మరియు డ్రై క్లీనింగ్ (6) కిరాణా షాపు–డయిరీ ప్రొడక్ట్సు తో సహా (7) మెడికల్ షాపు (8) ఎలక్ట్రికల్ వస్తువులు (వాచీ, రేడియో, రికార్డులు వగైరా. (9) పాన్ డబ్బాలు తోపాటు పైను షాపు (10) టెలర్ గూడ్సు – పాదరక్షలు & రిపేర్లతోసహా (11) స్పోర్ట్స్ & మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్సు & రిపేర్లు.

టెండరు డాక్యుమెంట్లకోసం విశాఖపట్నం స్టీలు ప్రాజక్టు, విశాఖపట్నం వారి పేరున జారీ చేయబడిన రు. 10/-ల విలువ గల పోస్టల్ ఆర్డర్‌కు వ్రాత మూలకమైన దరఖాస్తుతోపాటు పంపి, డిప్యూటీ మానేజర్ (అడ్మినిస్ట్రేషన్ / ఎస్టేట్) ఆర్. టి. సి. కాంప్లెక్స్–3 వ అంతస్తు, విశాఖపట్నం వారి కార్యాలయం నుండి 5 ఫిబ్రవరి 83 నుండి 10 ఫిబ్రవరి 83 వరకు ఆఫీసు పని వేళలో ఉ. 10 గం. నుండి మ. 1 గం. వరకు పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లతోపాటుగా ప్రతి షాపునకు దరఖాస్తు సొమ్ము క్రింద రు. 500/-లు విశాఖపట్నం స్టీలు ప్రాజక్టు, విశాఖపట్నం పేర్న డిమాండ్ డ్రాఫ్టును అందివ్వవలెను.

సీలువేసిన టెండర్లమీద "షాపుల కేటాయింపునకు టెండరు" అని స్పష్టముగా వ్రాసి, అన్ని విధముగా భర్తీ చేసి, డిప్యూటీ మానేజర్ (అడ్మినిస్ట్రేషన్ / ఎస్టేట్) విశాఖపట్నం స్టీలు ప్రాజక్టు, ఆర్. టి. సి. కాంప్లెక్స్, విశాఖపట్నం వారికి 15-2-83 నాడు మ. 1 గం. కు ముందుగా చేరునట్లు పంపవలెను. పదవ టెండర్లు అదేరోజు మ. 3 గం. లకు టెండరు దారుల సమక్షంలో తెరువబడును.

అయితే ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు విశాఖపట్నం స్టీలు ప్రాజక్టు యాజమాన్యం అధికారం అట్టిపెట్టుకున్నది.

---

## ఇన్‌స్పెక్టర్ గరుడ

మాటలు: లూయి

బొమ్మలు: బాపూ పాటిల్

"ఆవకాయ కేసు"




---

### EDUCATIONAL

డా. బి. ఆర్. అంబేద్కర్ మెమోరియల్ జూనియర్ కళాశాల, తెనాలి. ఈ క్రింది ఉద్యోగములకు అర్హత గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఒక దరఖాస్తు కరస్పాండెంట్‌గారి పేరుమరియొకటి గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారిగారి పేర పంపవలెను.

జూనియర్ లెక్చరర్ల పోస్టులు: (1) బాటనీ (రెండుపోస్టు—ఒ.సి). (2) ఎకనామిక్స్—1 (ఒ.సి.) (3) హిస్టరీ—1(ఎస్.సి.)(4) ఇంగ్లీషు—2(ఒ.సి.,ఎస్.సి.)(5) తెలుగు—1(ఎస్.సి.)

నాన్‌టీచింగ్ స్టాఫ్:—(1) జూనియర్ అసిస్టెంట్—1(ఒ.సి) (2) టైపిస్ట్—1(ఒ.సి.) (3) రికార్డ్ అసిస్టెంట్లు—4 (ఒకటిఎస్.సి.) (4) అటెండర్లు —4 (ఒకటి ఎస్. సి.)

దరఖాస్తు ఫారములు ఈ కార్యాలయమునకు 5.2.83 లోపు రు. 10 లు పోస్టల్ ఆర్డర్‌తో, కరస్పాండెంట్ పేర అందవలెను. పి.సంగీతరావు, సెక్రటరీ & కరస్పాండెంట్.

---

### సి.పి.డబ్ల్యు.డి. హైద్రాబాద్

ఉక్కు కర్మాగారం, నైజాగ్ వద్ద సోవియట్ కాంప్లెక్స్ నిర్మించుట కొరకు 7-2-83 నాడు మ. 3 గం. వరకు సీలువేసిన అయిటమ్ రేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఎంజనీరు (ఇ) హైదరాబాద్ సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్ నం-II. సి. పి. డబ్ల్యు. డి, నిర్మాణ్ భవన్, 2 వ అంతస్తు, సుల్తాన్‌బజార్. హైదరాబాద్– 500001 వారికి కోరబడుచున్నవి. సబ్ హెడ్ (1) కప్పరల్ సెంటర్‌నకు ఎలక్ట్రికల్ బిగింపులు & ఫ్యానులు బిగించుట. అంచనా విలువ రు. 83,912. (2) కప్పరల్ సెంటర్, సంపు, స్విమ్మింగ్ పూల్, క్యాంటీన్‌లకు మెయిన్ స్విచ్ బోర్డు, ఏర్పాటు చేయుట. అంచనా విలువ రు. 83,564/- (3) షాపింగు సెంటర్‌నందు ఎలక్ట్రికల్ బిగింపులు. ఫ్యానులు ఏర్పాటు చేయుట. అంచనా విలువ రు. 16,127/- (4) అడ్మిని స్ట్రేషన్-బ్లాం – మెయింటెనెన్స్ ఆఫీసు నందు ఎలక్ట్రికల్ బిగింపు. ఫ్యానులు, మరియు పవర్ వైరింగు ఏర్పాటు చేయుట. అంచనా విలువ రు. 8883/- (5) సంప్ నందు లోపల ఎలక్ట్రికల్ బిగింపులు, ఫ్యానులు, వెలుపలి లైటింగు, కేబుల్ వేయుట. అంచనా విలువ రు. 37,841/- (6) స్విమ్మింగ్ పూల్ కోసం ఎలక్ట్రికల్ బిగింపులు, మరియు ఫ్యానులు ఏర్పాటు చేయుట. వెలుపలి లైటింగు, కేబుల్ వేయుట వగైరాలతో సహా. అంచనా విలువ రు. 69,564/- (7) క్లినిక్ నందు ఫ్యానులు ఏర్పాటు చేయుట కేబుల్ వేయుటతోసహా. అంచనా విలువ రు: 16,196/- (8) క్యాంటీను నందు ఎలక్ట్రికల్ బిగింపులు మరియు ఫ్యానులు ఏర్పాటు చేయుట. అంచనా విలువ రు. 30,772/- పై ప్రతి సంఖ్య (4) వద్ద గల అయిటమునకు మినహా అన్ని పనులకు టెండరు ఫారము విలువ రు. 23-80. 4 వ అయిటమునకు విలువ 13-40. ఈ సొమ్మును చెల్లించి, (తిరిగి యివ్వబడదు) ఇటీవలి ఇ. ఇ. సి. పి. డి. పనులు నమోదు 5-2-83 నాడు సా 4గం. వరకు పొందవచ్చును. davp 635(1897)82

---

### హోమియోపతి

తెలుగు భాషలో పోస్టుద్వారా హోమియోపతి నేర్చండి. ఉచిత వివరాలకు: H.H. ఛోస్టీ ట్యూట్, శ్రీనా ఫోటో స్టూడియో ఎదుట లైను, నల్లకుంట, హైద్రాబాదు–44.

---




42 సంవత్సరముల వయస్సు గల బి. పి. యి. టి. బ్రాహ్మణ యువకునికి 8 లక్షల ఆస్తి, గౌరవ కుటుంబమునకు చెందిన వధువు కావలెను. వివరములతో జాతకం నెం. 11, కేంద్ర ఆంధ్రపత్రిక, విజయవాడ–3 కు వ్రాయండి.

---

### శుభవార్త

మీరెన్నివా వ్యాధితో బాధపడుతున్నారా లేక అర్థం కాలేదా–నాడి ప్రవీణ డాక్టర్ యస్. యస్. రావును కలిసి, సులాన్ బజారు ఇయారాడ్డీగా 1983 ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో సంప్రదించండి. ఇన్లాండ్ ఫ్లవర్. గ్యాస్ట్రిక్ ట్రబుల్సు, సరళ బలహీనత, చిత్తవ్యాధులకు ప్రత్యేకచికిత్స.



అడ్రసు: N. S. రావూస్ క్లినిక్

జాబిలీహిల్సు, ప్లాట్ నెం. 471,

హైదరాబాద్-500034. ఫోన్ నెం. 38498

---

## ఆదివారం రేస్ కార్డ్, ఎంపికలు

హైదరాబాదు, జనవరి 29:

మలక్‌పేటలో ఆదివారం జరిగే 15 వ రోజు రేసుల వివరాలు: ఎంపికలు

### 1 వ రేసు

మహారాష్ట్ర ప్లేట్ - 1000 మీ. 3 ఏండ్లవి మార్జిన్ - రం. 2.00.

1. బిగ్‌మూవ్ (55) ఎన్. బేగ్ 2. 2. డిమోంటార్టిఫుడ్ (55) దస్తగిర్ 3. 3. ప్రైమ్ మాగ్నెట్ (55) బి గామ్ 5. 4. ఆరోగంట్ కింగ్ (53 న్నర) జాకబ్ 4. 5. గేమ్‌మిన్ (53న్నర) బ్రిస్సన్ 1 6. రాయల్‌మాచ్ (53న్నర) జలీల్ 6.

### 2 వ రేసు:

బ్లూ మాక్స్ ప్లేట్-1200 మీ – క్లాస్ 5 జి.

1. గ్రాండ్ కానియన్ (60) మూర్తిగ్ 8 2. రాయల్ హీట్స్ (60) యాకూబ్ ఖాన్ 5. 3. గాడ్‌గిఫ్ట్ (55న్నర) మూనా వర్ 2. 4. సంతోషం (54) షంసుద్దీన్ 1, 5. రెడ్ స్పిన్స్ (50) రాప్ 4.

### 3 వ రేసు

తమిళనాడు ప్లేట్-1400 మీ-క్లాస్ 3

1. స్టార్ వరల్డ్ (60) భోంస్లే 5. 2. అస్లాన్ (58) మాత్యూస్ 4. 3. పేపర్స్ గోరి (57న్నర) విల్సన్ 1, 4. మహమూద్ (56న్నర) యాకూబ్ 7, 6. హైలాండ్ మోనార్క్ (58న్నర) మూర్తిగ్ 6 6. గోల్డ్ డాండీ (50) అస్ద్ 6. 7. సాటన్ స్పిండర్ (49) ఎస్. బేగ్ 2.

### 4 వ రేసు

శ్రీ ఎ. ఎన్. కృష్ణ గోల్డ్ కప్ 1800 మీ. క్లాస్ 2.

1. నెవర్ గివ్ ఇన్ (60) పిగమ్ 6. 2. రిచర్డ్స్ (57) షంసుద్దీన్ 2. 3. బాల్ (56) జాకబ్ 3. 4. ఆశ హిస్సీ (55న్నర) దస్తగిర్ 1. 5. క్రాంతి (55) ఎన్ బేగ్ 4. 6 అర్స్ అండ్ తీన్స్ (54) సిరాజుద్దీన్ 6.

### 5 వ రేసు

స్వీట్ మెమోరియల్ ప్లేట్-1400 మీ క్లాస్ 4

1. అమోరోసో (60) మాత్యూస్ 2. 2. బైర్డ్ వ్యూవర్ (56న్నర) విల్సన్ 7 స్టార్ వరల్ (55న్నర) యాకూబ్‌ఖాన్ 1. హైవర్‌సోవిక్ (52) ఎన్ బేగ్ 4. 5. నవ్వ (51న్నర) దస్తగిర్ 8. 6 లవర్ బాయ్ (50న్నర) బి. బి. అహ్మద్ 5. 7. స్వెల్‌గే (50న్నర) సిరాజుద్దీన్ 8. 8. వీనా (49) మునావర్ 6. 9. అరోహెడ్కులెస్ (47న్నర) జాన్‌స్టోన్ 9.

### 6 వ రేసు

వలక్‌సుమా ప్లేట్-1400 మీ క్లాస్ 4

1. ఫెయిర్ ప్రిన్స్ (60) దస్తగిర్ 2. పోండంట్ (51న్నర) జాకబ్ 4. 3. ది హెర్మిట్ (51న్నర) ఎస్. అహ్మద్ 1 4. ధర్మదాత (48) భోంస్లే 3.

జాక్‌పాట్– 2,3,4,5,6, రేసులు

ట్రిబుల్–4, 5. 6, రేసులు.

1. వ. తనాలా–5 వ రేసు.

2వ. తనాలా– 6వ రేసు.

### ఎంపికలు

1వ రేసు-1. గసమిస్ 2 డిమోంటార్టిఫుడ్. 2వ రేసు – 1. గ్రాండ్ కానియన్ 2. సంతోషం 3 వ రేసు-1. స్టార్ వరల్డ్ 2. అస్లాన్ 4వ రేసు-1. నెవర్ గివ్ ఇన్ 2. క్రాంతి 5వ రేసు - 1. లవర్‌బాయ్ 2. అమోరోసో 6 వ రేసు- 1. హాండంట్ 2. పెయిర్ ప్రిన్ట్.

### డేస్‌బెస్ట్ – స్కార్‌వరల్డ్

---

### గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ చెర్మన్‌గా ఎం. వెంకటరత్నం

హైదరాబాదు, జనవరి 29

గ్రామీణ విద్యుదీకరణకార్పొరేషన్‌కు చైర్మన్‌గా శ్రీ ఎం. వెంకటరత్నం నియామకులయ్యారు. ఇది కేంద్ర ఆధీనంలోని సంస్థ. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులకు గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలకు ఈ సంస్థ నిధులను సమకూర్చుతుంది. వ్యవసాయోత్పత్తి సాధించడానికి పంపుసెట్లకు ఎక్కువగా విద్యుత్ సరఫరా ఈ సంస్థ ప్రధానోద్దేశం శ్రీ వెంకటరత్నం రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకి కార్యదర్శిగా పని చేశారు. కొంతకాలం పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు మేనేజింగ్ డైరెక్టరుగా కూడా అయన పనిచేశారు.

---

### అడ్వకేటు జనరల్‌గా కుమారస్వామి బ్రహ్మణ్య రెడ్డి నియామకం

హైదరాబాదు, జనవరి 29:

శ్రీ కుమార స్వామి బ్రహ్మణ్య రెడ్డి రాష్ట్రానికి అడ్వకేటు జనరలుగా నియమితులయ్యారు. ఆయన పదవీ స్వీకారం రేపు జరుగుతుంది. ఈ నియామకం అమలులోకి వస్తుంది.

---

### శ్రీమతి గాంధితో త్రిపాఠి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి. 28

కాంగ్రెస్ (ఐ) వర్కింగ్ ప్రెసిడెంటు శ్రీ కమలాపతి త్రిపాఠి నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు. ఆయన ఏ. ఐ. సి. సి. (ఐ) పునర్వ్యవస్థీకరణ గురించి ఆమెతో చర్చించి నట్లు తెలుస్తున్నది.

శ్రీ త్రిపాఠి ఈ రోజు ఉదయం ఏ. ఐ. సి. సి. (ఐ) ఆఫీసులో తన కొత్త పదవిని స్వీకరించారు. రాజీనామా లిచ్చిన నలుగురు ప్రధాన కార్యదర్శులు కోశాధికారి శ్రీ సీతారాం కేసరి ఆయన ఆఫీసుకు రాగానే స్వాగతం ఇచ్చారు.

---

### కావలెను

గుంటూరు, పశ్చిమ జిల్లాలలోగల మా కాన్వెంట్సు (బాంచీలలో పని చేయుటకు 10 to 10 టుడిగ్రీ అర్హతగల టీచర్సు కావలెను. దరఖాస్తు పారంతో స్వంత అడ్రస్‌కవరుతోపంపండి. నేరాజి కాన్వెంట్సు ఆఫీసు, ఆర్. టి. సి. డిపో వెనుక, నర్సరావుపేట.

---

### సవరణ

29-1-83 వ తేది ఈ దినపత్రికలో 2 వ పేజీలో ప్రచురింపబడిన డా. జి. వి. రావ్ ప్రకటనలో సంప్రదించు కాలము జనవరి 28 నుండి ఫిబ్రవరి 22 కు బదులుగా జనవరి 28 నుండి ఫిబ్రవరి 2 వరకు అని సవరించి చదువుకోవగలరు.

---

### మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్

శంకరపల్లి (హైదరాబాదుజిల్లా) వద్ద 20 మీటర్ల నీళ్ళలో 1,50,000 గాలన్ల కెపాసిటీగల ఒక వేసర్ హెడ్ ఆర్ సి రిజర్వాయరు నిర్మించు పనికి తేది 2-2-83 నాటికి అందునట్లు దరఖాస్తులు చీఫ్ ఇంజనీర్ (ప్రాజక్ట్సు) ప్రొక్యూర్‌మెంట్, చంద్రలోక్ కాంప్లెక్స్, నెం. 111, ఎస్. డి. రోడ్, సికింద్రాబాదు 500003 వారికి కోరబడుచున్నవి. అందవా విలువ రు 9 లక్షలు. ఇతర వివరాలకై తేది 19-1-83 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 683(1305)/82

---

### ప్రకటన

పి. వి. బి. కె. సీరీస్.

1. ఇంటర్ ఇంగ్లీషు గైడ్స్ అండ్ టెస్ట్ పేపర్స్.
2. ఏ. పి. పి. యస్. సి. అన్ని గ్రూపులకు గైడ్స్.
3. కాంపిటిటివ్ పరీక్షలకు "ఎ హేండ్ బుక్ ఆఫ్ ఇంగ్లీషు గ్రామర్"
4. బి. కాం. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు – ఎకౌంట్స్ పబ్లిక్ పేపర్స్.
5. ఆంధ్రా యూనివర్శిటీ డిగ్రీ క్లాసులకు ఇంగ్లీషు గైడ్స్, టెస్ట్ పేపర్స్. గ్రామర్ గైడ్స్.

ప్రచురణ కర్తలు:

గోల్డెన్ పబ్లిషర్స్, గుడివాడ.

---

### జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

ఈ దిగువ వాటిని సరఫరా చేయుటకై సీలు వేసిన టెండర్లు 18.2.83 తేదీ నాటి వరకు డిప్యూటీ డైరెక్టర్ జనరల్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సదరన్ రీజియన్, 6-1-72 లక్ష్మీనారాయణ్, హైదరాబాదు-500004 వారికి కోరబడుచున్నవి. (1) సెట్ నెం. 29/82-83. ఎస్. డబ్ల్యు. టి. సింగిల్ ట్యూబ్ కోర్ బారెల్ 6.00 మీటర్లు (20 అడుగులు) సైజు– బి. ఎస్ ఎస్. 4019 పార్ట్ 1 ఆఫ్ 1974 నకు సరిపోవు ఎస్ డబ్ల్యు / బి డబ్ల్యు డ్రిల్ రాడ్‌ను తీసుకొనుటకు 6-టి-సి-ఇన్‌సర్టెడ్ హెడ్ తో మా, బ్లాంక్ బిట్, రీమింగ్ షెల్ మరియు కోర్ లిఫ్టర్ తో సహా – 20 నెంబర్లు. (2) సెట్ నెం. 29/82-83, ఎస్ డబ్ల్యు. టి. సింగిల్ ట్యూబ్ కోర్ బారెల్ 3.00 మీటర్లు (10 అడుగులు) సైజు – బి ఎస్ ఎస్. 4019 పార్ట్ 1 ఆఫ్ 1974 నకు సరిపోవు ఎస్ డబ్ల్యు / బి డబ్ల్యు డ్రిల్ రాడ్‌ను తీసుకొనుటకై 6-టి. టి ఎన్ సెర్టెడ్ హెడ్‌తోను, బ్లాంక్ బిట్, రీమింగ్ షెల్ మరియు కోర్ లిఫ్టర్ తో సహా–35 నెంబర్లు.

టెండరు షెడ్యూలునకు గాను రూ. 10 లను నగదు (రిటర్న్ చెల్లింపబడ) చెల్లించి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (స్టాక్) జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సదరన్ రీజియన్, 6-1-72 లక్ష్మీనారాయణ్, 5-5-449, మనోరంజన్ బిల్డింగ్, ముఖర్జీనగర్ రోడ్, హైదరాబాదు-500001 నుండి 27-1-83 నుండి 8-2-83 వరకు సంపాదించుకొనగలరు. ఇతర వివరాలకై తేది 26-1-83 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 606(138)/82

---

## ఏజంట్లు కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్ర పత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండరు కావలెను.

| ఊరు | జిల్లా |
|---|---|
| కల్యాణదుర్గము | అనంతపురం |
| కనేకల్లు | " |
| కమలాపురం | కడప |
| వనపర్తి | మహబూబ్‌నగర్ |

బిజినెస్ మేనేజరు, ఆంధ్ర పత్రిక

---

### కలక్టరేట్ ఆఫ్ కస్టమ్స్ & సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ హౌస్, కొచ్చిన్ – 3

### వేలం నోటీసు

స్వాధీనపర్చుకోబడిన వస్తువులు అనగా రసాయనములు, యంత్రాల విడి భాగాలు, వేరు వేరుగా వున్న ఎలెక్ట్రిక్ మరియు ఎలెక్ట్రానిక్ వస్తువులు (మోటార్లతో గల సెంట్రి ఫ్యూగల్ పంపులు, ట్రాన్సుఫార్మర్లు, ట్రాన్సిస్టర్లు (వదర్) టేపు రికార్డర్లు మరియు వాటి విడి భాగాలు, మూవీ ప్రొజెక్టర్లు, కాల్కులేటర్లు, ట్యూనర్లు, మైక్రోఫోన్, ఎలెక్ట్రిక్ హారన్లు, కుట్టుమిషన్లు (ఎలెక్ట్రిసిటీ) టి. వి, ఎలెక్ట్రిక్ స్టోవ్ వగైరా వగైరాలతో సహా) వివిధ రకాలైన పనిముట్లు (పైయర్లు, గొడ్డళ్ళు, పైపు లైనులు. రెంచీలు, మత్తులు, లాన్‌మూవర్, గ్లాస్ కట్టర్లు. ప్రెజరీగేజ్ వాటర్లు (తరగతి వారిగా), బ్యాటరీలు, గ్రాజిడ్ క్యాబినెట్లు, స్టోరేజి టాంకులు, ఆయిల్ డ్రమ్ములు, స్క్రేప్–రాగి, కంచు, వగైరా) సైకిలు విడిభాగాలు, ఎలెక్ట్రిక్ ఫ్యాన్ భాగాలు, సిఫిలిటిక్ & ఇతర వగ్గాలు, పస్త్రాలు, దుస్తుల (తరగతి వారిగా). సోడా క్రాట్స్, వింగ్స్, గడియారాలు, బొల్లులు. గాజులు, వాల్–పేపర్లు, వాల్–పిక్చర్లు. పెంట్ ప్యాన్సు సామగ్రి, తలుపు తాళాలు. రెస్టులన్, క్లాత్, కార్పెట్లు. పి. వి. సి. పేపర్లు. లైనోలియం, వైలన్ చేపల వలలు, చాపలు. తారపాలిన్లు, ఎలెక్ట్రిక్ టెస్టులైట్. వగైరాలు కస్టమ్స్ హౌస్ ఆవరణలో 1983 ఫిబ్రవరి 5 శనివారం ఉ. 10 గం. లకు బహిరంగవేలం ద్వారా అమ్మబడును. సామగ్రిని 1983 ఫిబ్రవరి 3 మరియు 4 తేదీలలో ఆఫీసు వేళలో తనిఖీ చేసుకొనవచ్చును. సామగ్రి యొక్క విశదమైన జాబితాతో పాటు అమ్మకం నిబంధనలు సూపరింటెండెంట్ (జి) కస్టమ్స్ హౌస్, కొచ్చిన – (3) నుండి అభ్యర్థన ద్వారా పొందవచ్చును. davp 532(90)82

---

## Setwin సెట్విన్ ఔట్

(జంటు నగరాలలోని ఉపాధి కల్పన మరియు శిక్షణ సంస్థ)

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ)

5-9-194/ఎ/1, పయస్ టవర్, చిరాగ్ అలీ లేన్, హైదరాబాదు.

నెం. 361/Setwin/Trg/83 తేది 25-1-83

### సెట్విన్ ఉపాధి కల్పన శిక్షణా కార్యక్రమం

రాబోయే రోజులలో శిక్షణ పొందుటకై హైదరాబాదు మరియు సికింద్రాబాదు నగరాలలో మాత్రమే నివసిస్తున్న ఎస్. సి. లు, ఎస్ టి. లు, బి. సి. లు మరియు ఇ. బి. సి. లకు చెందిన అభ్యర్థుల నుండి నిర్ణీత ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

| వ. నెం. | కోర్సు పేరు | కాల పరిమితి | అర్హతలు |
|---|---|---|---|
| (1) | ప్లాస్టిక్ క్వాలిఫైడ్ టెక్నీషియన్ (Course) | 6 నెలలు | S. S. C. ఉత్తీర్ణత |

వయస్సు: 18 నుండి 25 యేండ్లు.

స్టైఫండు: నెలకు రూ. 50/—

సెట్విన్ హెడ్ ఆఫీసు నందు తేది 1-2-1983 నుండి 8-2-83 వరకు ఆఫీసు పని వేళలో దరఖాస్తులు జారీ చేయబడి, స్వీకరించ బడును. పోస్టు ద్వారా వచ్చు దరఖాస్తులు అంగీకరించ బడవు.

(సం) భేర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు.

సెట్విన్ పొర సంబంధిత అధికారిచే జారీ చేయబడింది.

---

Khan & Sons

### నందిగామ పంచాయితీ సమితి

### టెండరు నోటీసు

ఆర్. సి. నెం. ఇ/3619/82. తేది 25—1—83.

యీ క్రింద తెలుపబడిన పనులకు రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

| వరుస నెం. | పనిపేరు | అంచనా మొత్తం | ఇ.ఎం.డి. | టెండరు షెడ్యూలు విలువ | సేల్సు టాక్సు | పని పూర్తి చేయు అవధి | అర్హత గల కాంట్రాక్టర్లు |
|---|---|---|---|---|---|---|---|
| 1. | తొర్రగుడిపాడునుండి కొణతమాత్మకూరు, పోవురోడ్డు ప్రత్యేక మరమ్మత్తులు. | 10000 | 150 | 78 | 3.32 | 3 నెలలు | యల్. యస్. |
| 2. | పాళ్ళు నూరుమండి కొడవటికల్లు పోవు రోడ్డు ప్రత్యేక మరమ్మత్తులు. | 10000 | —డిటో— | | | | |
| 3. | పల్లగిరి (కొత్తూరు) నుండి రాఘవాపురం పోవు రోడ్డు మరమ్మత్తులు. | 10000 | —డిటో— | | | | |
| 4. | పెనుగంచిప్రోలునుండి లింగగూడెం పోవురోడ్డు ప్రత్యేక మరమ్మత్తులు. | 10000 | —డిటో— | | | | |

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు తేది 7—2—83 వరకు స్వీకరించబడును. పూర్తి చేయబడిన టెండర్లు తేది 9—2—83 సాయంత్రము 6 గంటలవరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము 4 గంటలకు దిగువ వంతకుదారు లేక అనుమతిపొందిన వారిచేగాని బోజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

మిగతా అన్ని వివరములు కార్యాలయము పనివేళలో తెలుపబడిన వచ్చును.

ఏ కారణము తెలుపకుండగనే స్వీకరించిన ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు మండలాభివృద్ధి అధికారి, నందిగామవారికి హక్కుగలదు.

(సం) కె. సుందరరామయ్య,

మండలాభివృద్ధి అధికారి, నందిగామ.

---

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

### కొత్త తెలుగు నాటక రచనలకు ఆహ్వానము

సాంఘిక ప్రయోజనము, ప్రదర్శన సౌలభ్యము గల తెలుగు నాటక రచనలను ప్రోత్సహించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ, (1) కుల మత సామరస్యము (Communal Harmony) (2) సమ సమాజ నిర్మాణము (Social Equality), (3) పరకట్నదురాచారం అంశములపై నాటక రచనలను ఆహ్వానించుచున్నది. పై మూడు అంశములో ఉత్తమ రచన ఒక్కొక్క దానికి రూ. 5000/-లు బహుమతి ఇవ్వబడుతుంది. రచనలు తెలుగు భాషలో, తెలుగుతనం ప్రతిబింబించేవిగా ఉండి, అనువాద అనుసరణలు గాక, స్వంత రచనలై, నాటక ప్రదర్శన కాలము 2-30 గంటలకు మించకుండా, 2 గంటలకు తగ్గకుండా, ఔత్సాహిక నాటక సమాజములు విరివిగా 

**ఉచిత బహుమతి పథకము**

ఉచిత బహుమతి పథకము, చీరు కానుకతో సహా, రిజిస్టర్డు పోస్టులో రూపాయి యివ్వబడింది. స్టైయిల్స్ స్టిలు పత్ర ప్రమాణ, ఇతర గృహోపయోగములు రూ. 90/- విలువ గలది రూ. 10/- లకే లభించును. పోస్టుఖర్చు రూ. 10/- లు. మొదటి 3 కూపన్లు ఉచితము. ఈ గొప్ప అవకాశం విని వినియోగించుకొనండి.

Apply to: S. D. V. ENTERPRISES
3, Doraiswamy Street, Vadapalani Madras-600026.

డాక్టర్ వి.వి.సుబ్బారావు R.M.P
ప్రసిద్ధ సెక్స్‌టాన్ నిపుణత
గౌతమీరసాయనశాల, బాపట్ల

BREASTONE
వక్షోజ సౌందర్య
వనిత
రూపమునకు
గౌతమీరసాయనశాల, బాపట్ల 165


తి: సూపర్ వేస్ టెలిఫోన్ 2318

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం — రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము,
రహదారులు మరియు భవనముల శాఖ, కడప సర్కిల్, కడప.

**NIT No. 1/DI/82-83** తేది 18-1-83

ఈ క్రింద తెలిపిన స్టేటుమెంటునందు యివ్వబడిన ప్రకారము వివిధ సైజులలో స్టీలను సమకూర్చుటకై పేరు పొందిన సంస్థల నుండి లేదా అధికార జాబితా నుండి సీలు చేసిన కొటేషన్లు సూపరింటెండింగు యింజనీర్ (ర & భ), కడప వారిచే వారి కార్యాలయమునందు తేది 16-2-1983 నాడు మ. 3 గం. (ఐ.ఎస్.టి) వరకు అందుకోబడి, అదే రోజున సా. 3-30 గంటలకు (ఐ.ఎస్.టి.) సూపరింటెండింగ్ ఇంజనీర్ వారిచే గాని లేదా వారిచే నియమించబడిన వారిచే గాని తెరవబడును.

| క్రమ సంఖ్య | అయిటము వివరణ | కడ్డీల (RODS) సైజులు | టార్ - 42 స్టీలు | మైల్డు స్టీలు | ఉన్నంత సమయములో చెల్లించవలసిన రవాణా సొమ్ము | ధరావత్తు ఎగ్జిక్యూటివు ఇంజనీరునకు చెల్లించవలసినది | అమ్మకము పన్నుతో లేదా రెండురు పెడ్యూలు ఖరీదు | కాంట్రాక్టు కూడా | రెండురు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ తరగతి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 2 | | 3 | | | 4 | 5 | 6 | 7 | 8 |
| 1) | స్టీలు పన్నుయి ఖరీదు అమ్మకం పన్నుతో చేరి మరియు ఈక్రింద కన బడిన డిపార్ట్‌మెంటులో సెక్షన్ స్టోర్సు వద్దకు రెండు స్థలముల వద్ద దిగుమతి దిగుమతి ఖర్చులతో సహా — కడప సెక్షన్ స్టోర్సు. | కడప (ర & భ) డివిజన్ | | | రూ. 23,800/- | కడప | రూ. 20-90 | 1½ నెం | పేరు పొందిన సంస్థ మరియు అధికార జాబితా. |
| | | 6 మి.మీ. | - | 2 M.T | | | | | |
| | | 8 " | 12 M.T | - | | | | | |
| | | 10 " | 26 " | 9 M.T | | | | | |
| | | 12 " | 13 " | 45 " | | | | | |
| | | 16 " | 7 " | - | | | | | |
| | | 20 " | 2 " | - | | | | | |
| | | 25 " | 53 " | 1 M.T | | | | | |
| | | 28 " | - | 2 " | | | | | |
| | | 32 " | - | 18 " | | | | | |
| | | | 113 M.T | 77 M.T | | | | | |
| 2) | స్టీలు పన్నుయి ఖరీదు అమ్మకం పన్నుతో చేరి మరియు ఈక్రింద కన బడిన డిపార్ట్‌మెంటులో సెక్షన్ స్టోర్సు వద్దకు రెండు స్థలముల వద్ద దిగుమతి, దిగుమతి ఖర్చులతో సహా — తిరుపతి సెక్షన్ స్టోర్సు. | తిరుపతి (ర&భ) డివిజన్ | | | 27,100/- | తిరుపతి | 20-40 | -డిటో- | -డిటో- |
| | | 6 మి.మీ. | 9 M.T | 18 M.T | | | | | |
| | | 8 " | 27 " | - | | | | | |
| | | 10 " | 45 " | - | | | | | |
| | | 12 " | 54 " | - | | | | | |
| | | 16 " | 36 " | - | | | | | |
| | | 20 " | 18 " | - | | | | | |
| | | 25 " | 9 " | - | | | | | |
| | | | 198 M.T | 18 M.T | | | | | |
| 3) | స్టీలు పన్నుయి ఖరీదు అమ్మకం పన్నుతో చేరి మరియు ఈక్రింద కన బడిన డిపార్ట్‌మెంటులో సెక్షన్ స్టోర్సు వద్దకు రెండు స్థలముల వద్ద దిగుమతి దిగుమతి ఖర్చులతో సహా — చిత్తూరు సెక్షన్ స్టోర్సు. | చిత్తూరు (ర& భ) డివిజన్ | | | 20,200/- | చిత్తూరు | 20-90 | -డిటో- | -డిటో- |
| | | 6 మి.మీ. | 4 M.T | - | | | | | |
| | | 8 " | 40 " | - | | | | | |
| | | 10 " | 26 " | - | | | | | |
| | | 12 " | 48 " | - | | | | | |
| | | 16 " | 14 " | - | | | | | |
| | | 25 " | 29 " | - | | | | | |
| | | | 161 M.T | | | | | | |
| 4) | స్టీలు పన్నుయి ఖరీదు అమ్మకం పన్నుతో చేరి మరియు ఈక్రింద కన బడిన డిపార్ట్‌మెంటులో సెక్షన్ స్టోర్సు వద్దకు రెండు స్థలముల వద్ద దిగుమతి దిగుమతి ఖర్చులతో సహా — ఎర్రగుంట్ల సెక్షన్ స్టోర్సు. | ప్రొద్దుటూరు (ర & భ) | | | 19,600/- | ప్రొద్దుటూరు | 20-90 | -డిటో- | -డిటో- |
| | | 6 మి.మీ. | - | 1 M.T | | | | | |
| | | 8 " | 4 M.T | - | | | | | |
| | | 10 " | 40 " | - | | | | | |
| | | 12 " | 40 " | 60 M.T | | | | | |
| | | 16 " | - | 10 " | | | | | |
| | | 28 " | - | 1 " | | | | | |
| | | | 84 M.T | 72 M.T | | | | | |

1) కడ్డీలు 9 నుంచి 13 మీటర్లు పొడవు వుండవలయును. తక్కువ పొడవుగలవి అంగీకరించబడవు.

2) స్టీలు పరీక్షించబడిన రకముదై వుండాలి. ఐ. ఎస్. టి. స్పెసిఫికేషన్ల ప్రకారము వుండి వరకుతోటుగా స్టీలు అధారిటీచే జారీ చేయబడిన టెస్టు సర్టిఫికేటుకు సంస్థలు జతపరచవలయును.

3) టెండరు ఫారముల ఖరీదును ఈ క్రింది హెడ్ ఆఫ్ అక్కౌంటులో ఖజానాయందు చెల్లించి టెండరు ఫారముల కొనుగోలు నిమిత్తము వారు దరఖాస్తునకు జతపర్చి పంపాలి. దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేది: 7-2-1983.

Head of account:- 882 Cash Remittances P.W.D. III O.R. Remittances in favour of the Executive Engineer (R & B) పై 5వ కాలమునందు తెలపబడిన విధముగా.

4) టెండరు ఫారము తేది 9-2-1983 మరియు 10-2-1983 నాడు పని వేళలయందు సూపరింటెండింగు యింజనీరువారి కార్యాలయము (ర & భ) కడప వర్కులు, కడప వద్ద టెండరు ఫారములు స్వయం చేయబడును.

5) ఆలస్యముగా లేదా గడువు తేది తర్వాత తేదిన వచ్చిన కొటేషన్లు అంగీకరించబడవు. టెండరు ఫారముల ఖరీదు విట్టి పరిస్థితులయందును తిరిగి యివ్వబడదు లేదా తదుపరి పేలువునకు గాని లేదా ఏదేని ఇతర పద్దునకు ఖరీదుపెట్టబడదు.

6) విజయము పొందిన పోటీదారుడు అతని రేటు నిర్ధారణ చేసినట్లు అందుకోబడిన 15 రోజులలోగా సమ్మతిచేయవలెను. పొడిగింపు మంజూరుచేయబడదు.

7) విజయం పొందిన పోటీదారుడు పైన 4వ కాలమునందు తెలియపర్చిన ధరావత్తును నిర్ణీత ఫారములో ఎగ్జిక్యూటివు యింజనీరు (ర & భ) పైన 5వ కాలమునందు తెలపబడినవారి పేర్ల డ్రాఫ్టు లేదా బ్యాంకు గ్యారంటీ రూపములో చెల్లింపులు జరిపే పక్షంలో ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్‌నకు చెల్లించి సూపరింటెండింగ్ యింజనీర్ వారి కార్యాలయమునందు ఒప్పందం పరిష్కారం చేసుకొనక ముందుగా రు 10.000 (అక్షరాల పది వేల రూపాయలు) డిమాండు డ్రాఫ్టును ఎగ్జిక్యూటివు యింజనీర్ రహదారులు & భవనముల శాఖ వారి పద్దునకు కట్టి మిగతా పైకమునకు బ్యాంకు గ్యారంటి జతపరచవలెను. ఈ మొత్తమును ఒప్పందమునందు చూపిన మొత్తం పరిమాణం విజయవంతంగా పూర్తి చేసిన తరువాత 15 రోజులలోగా తిరుగుబడి చేయబడును.

Head of account:— "K- Deposits and advances (a) Deposits not bearing interest. Major head 843 Civil deposits (b) Revenue deposits (c) Security deposits."

8) రేట్లను నిర్ధారణ చేసిన పిదప ధరలో ఏమైనా లేదా వున్నట్లయితే ఈ డిపార్టుమెంటు అంగీకరించదు.

9) నిర్ణీత సమయములో సంస్థలు సమ్మయి చేయని పక్షంలో కాంట్రాక్టులను రద్దుపర్చి ధరావత్తును ప్రభుత్వ చరం చేయబడును. ఇటువంటి చర్య తీసికొన్నందులకు సంస్థలు అధికారులను అడిగే హక్కు లేదు.

10) రవాణాయందు ఏదైనా నష్టంగాని లేదా పాడైనను సంస్థలే ఆ నష్టమును భరించవలెను.

11) ఏ కారణం తెలియజేయకనే ఏ కొటేషనునైనా లేదా అన్నింటిని తిరస్కరించు అధికారం సూపరింటెండింగు ఇంజనీరు (ర & భ) వారు గల్గియున్నారు.

12) సంస్థలు సమ్మయి చేసిన స్టీలుకు కూటికి రు. 95-00 ల చొప్పున చెల్లించెదరు. రు. 5-00 మొత్తం వస్తుయిలయిన వెంటనే చివరి బిల్లులో చెల్లించబడును.

13) ఏదైనా అయిటమునందు స్టీలు ఎక్కువ కావలసిన విజయము పొందు సంస్థలువారియొక్క ఒప్పుకున్న ధర ప్రకారం సమ్మయి చేయవలెను. దీనికొరకుగను ప్రత్యేకముగా ఏమీ యివ్వబడదు.

(సం) టి. రాజారావు
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదారులు మరియు భవనముల శాఖ, కడప సర్కిలు, కడప.

PR No. 176/C2/Advt/83

# విబంధదేశాల అధినాయక సమావేశానికి క్యూల్లర్ హాజరు

జక్కరాజ్యసమితి, జనవరి 29

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పెరెజ్ డి క్యూల్లర్ న్యూఢిల్లీలో జరగనున్న విబంధదేశాల అధినాయక సమావేశానికి హాజరవుతారు.

ఈ విషయాన్ని ఆయన స్వయంగా విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ క్యూల్లర్ విబంధదేశాల అధినాయక సమావేశంలో ప్రసంగించవచ్చునని తెలుస్తున్నది.

ఈ సమావేశం గురించే కాకుండా విరాయుధీకరణ, నమీబియా సమస్య, ఉత్తర, దక్షిణదేశాల చర్చలు మున్నగు అనేక విషయాల గురించిసమితి ప్రధాన కార్యదర్శి మాట్లాడారు.

నమీబియా సమస్యను గురించి మాట్లాడుతూ ఆయన ఈ సమస్యకు సత్వరం పరిష్కారాన్ని కుదర్చకపోతే మధ్యప్రాచ్యంలో ఎటువంటి పరిస్థితి ఉన్నదో అటువంటి పరిస్థితే ఆఫ్రికా దక్షిణ ప్రాంతంలో కూడా తలెత్తవచ్చునని శ్రీ క్యూల్లర్ హెచ్చరించారు.

ఉత్తర, దక్షిణదేశాలు తమసమస్యల పరిష్కరించుకోవడానికి చర్చలు జరుపుకోవడమే ఉత్తమ మార్గమని, ఉభయ పక్షాలు శ్రద్ధగా చర్చలు జరుపుకుంటే సమస్యను పరిష్కరించుకోవడం త్వరలోనే సాధ్యమవుతుందని ఆయన చెప్పారు.

అణ్వస్త్ర విరాయుధీకరణకు సంబంధించిన కొత్త ప్రతిపాదనల గురించి ప్రస్తావిస్తూ రష్యా మున్నగు వివిధ దేశాలు సమర్పించిన ప్రతిపాదనలు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు.

## ఇం.కాం. కార్యకర్తలకు ఉమారెడ్డి కృతజ్ఞత

హైదరాబాదు, జనవరి 29:

ఇందిరా కాంగ్రెస్ అధికారం కోల్పోయినందువల్ల నిరుత్సాహ పడవలసిన పనిలేదని, ప్రజా సేవకు పునరంకితమై ద్విగుణీకృతోత్సాహంతో పని జేయాలని శాసన సభ్యురాలు శ్రీమతి ఉమా వెంకట్రామరెడ్డి కార్యకర్తలను ఉద్బోధించారు.

నారాయణ గూడలోని వై.ఎం.సి.ఎ.లో ఏర్పాటైన పార్టీ కార్యకర్తల సమావేశంలో మేడ్చల్ నియోజక వర్గంలో తన విజయానికి క్రమించి పనిచేసిన కార్యకర్తలకు శ్రీమతి ఉమారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

సభకు రంగారెడ్డి జిల్లా ఇం. కాం. అధ్యక్షులు శ్రీ వెంకట రెడ్డి అధ్యక్షత వహించారు. తనకు స్ఫూర్తి నిచ్చి ప్రోత్సహించిన మాజీ ముఖ్యమంత్రి పంజాబ్ గవర్నర్ డా॥ చెన్నారెడ్డికి ఆమె తన కృతజ్ఞతలు తెలిపారు.

(హి.స)

## మందాసాకు తాలూకా స్థాయికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 29:

శ్రీకాకుళం జిల్లాలోని మందాసా సబ్ తాలూకాను తాలూకా స్థాయికి పెంచాలని మాజీ శాసన సభ్యుడు శ్రీ గౌతు లచ్చన్న నాయకత్వంలో ఒక ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది.

సోంపేటలోని తాలూకా రెవెన్యూ కార్యాలయాలతో స్వాతంత్ర్యానికి ముందు ఏర్పడిన మందాసా సబ్ తాలూకా ఈ నాటికీ అదేవిధంగా ఉన్నదని, దీనిని తాలూకా స్థాయికి పెంచవలసిన అవశ్యకతను గూర్చి అధికారులు సిఫార్సులు చేసినా, ప్రజాందోళనలు జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆ ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ రామారావుకు తెలిపింది.

శ్రీ లచ్చన్నతో పాటు శ్రీ మెట్టు కాశయ్య, శ్రీ కి. నారాయణస్వామి, శ్రీ గౌతు శివాజి ముఖ్యమంత్రిని కలిసి పైమేరకు వినతి పత్రం సమర్పించారు.

## రంగస్థల నటుల మృతి: నాటక అకాడమీ సంతాపం

హైదరాబాద్, జనవరి 29:

ప్రఖ్యాత రంగస్థల నటులు శ్రీ వి. రామస్వామి నటులు (విజయవాడ), సువ సిద్ధ రంగస్థల నటులు, నాటక రచయిత, శ్రీ ప్రఖ్యా శ్రీరామమూర్తి (విజయవాడ) మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ కార్యవర్గ సమావేశం కీర్తిశేషుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంతాప తీర్మానం ఆమోదించింది.

## తెలుగుదేశం జిల్లా కన్వీనర్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29:

గుంటూరుజిల్లాకు చెందిన శ్రీ కొమ్మినేని తిరయ్య, ఖమ్మంజిల్లాకు చెందిన శ్రీ పుత్తంవాక శ్రీ కృష్ణప్రసాద్ వరంగల్‌జిల్లాకుచెందిన శ్రీ వి. శివాజీ, నల్గొండజిల్లా కుచెందిన శ్రీ మిక్కిలినేని కోటారామయ్యలను కన్వీనర్లుగా నియమించినట్లు తెలుగుదేశం పార్టీ ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించింది.

## టీవీలో ఈరోజు

5.28 గం. కు గాంధీజీ స్మృతులు. 5.30 గం. కు హిందీ చలన చిత్రం. 6.30 గం. కు ఈ వారంలో కార్యక్రమాల విశేషాలు, మళ్లీ కలసినచిత్ర ప్రదర్శన, పంట అవార్డుల ప్రదానోత్సవంపై టి. వి. నివేదిక, బాత్మినార్ ఛాలెంజ్ రాలీ విశేషాలు, జాతీయ కార్యక్రమాలు.


రు. 100 అవా చేయండి.
30 రోజులు టైలీ ఉచితం — భారత దేశంలో ప్రప్రథమం
అత్యంత సుందరమైన పరిక్రాంత్ టు-ఇన్-వన్ టెప్పు 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ ప్రత్యేక ఎఫ్ ఎమ్ & ఎ/సి పవర్‌తో పని రు. 280 విలువైనది. అన్ని పట్టణాలలో దొరు. 180 మాత్రమే. కైపెన్సు అవసరం లేదు. వి.పి.పి. ద్వారా ప్రతి గ్రామం, పట్టణానికి సరఫరాజరుగుతుంది. రెండేళ్ల గ్యారంటీ. వెంటనే మీ ఆర్డర్ పంపండి.
MAHARAJA ELECTRONICS (Regd)
D-49, Arjun Nagar, SJ Enclave, N. Delhi-49.

మొత్తం బహుమతుల రత్నం:
రూ. 29,70,000 బహుమతుల సంఖ్య 1:03:831
ప్రత్యేక లాటరీ డ్రా 8-2-1983
లాటరీ బహుమతి రూ. 10,00,000
5 ప్రథమ బహుమతులు రూ. 1,00,000 ప్రతీకటి
40 తృతీయ బహుమతులు రూ. 5,000 ప్రతీకటి
25 ద్వితీయ బహుమతులు రూ. 10,000 ప్రతీకటి
మరియు ఎన్నో ఇతర బహుమతులు
టిక్కెట్టు ఖరీదు రూ. 2/-
ఎం. వి. ఎస్. ప్రసాదరావు, ఐ. ఎ. ఎస్.,
కమీషనర్ అండ్ సెక్రటరీ టూ గవర్నమెంట్ అండ్ కమీషనర్ అండ్ స్టేట్ లాటరీస్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్-500 029.
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లాటరీలు


## ప్రకటన

మా క్లయింటు The Salaried Employees Cooperative House Building Society Limited, కాకినాడ — నెం. సి. 725. కాకినాడ, కాకినాడ కావలసినవారు (1) శ్రీ దేగల సూరన్నగారి కుమారుడు సత్యయ్యకావు (2) దేగల కనకయ్య కావుగారి భార్య వెంకట రమణమ్మ, (3) నాగవదేవర వెంకట్రావుగారిభార్య సూర్యకాంతంగార్లున్నూ, వదరు దేగలకనకయ్య కావుగారి కుమార్లు అయిన మల్లేశ్వరకుమార్, రామమోహన్ రావుగార్లు వారిలాయాలు కాకినాడ సూర్యారావుపేట గ్రామములోని పాత స.నెం. 341/ఎ, కొత్త స.నెం. 288/8, పాతస.నెం.342— కొత్తస.నెం. 218/2, పాత స.నెం. 341/ఎ— కొత్త స.నెం. 228/2, తిట్టు గంభూమిలో Director of Town Planning వారివల్ల Lay out Plan నెం. 358/82 నెంబరుగా అప్రూవుచేయబడిన Lay Out Planలోని 150ప్లాట్లు (అనగా ప్లాట్లు నెం.39టు 49, 50 టు 63, 80, 81, 84 టు 94 96 టు 110, 111టు 121, 122టు 132, 133 టు 148, 149 టు 166 167 టు 184, 185 టు 190, 191 టు 193, 194 టు 207 వ్వు గలవి) మా క్లయింట్లుకు విక్రయించుటకు అంగీకరించి మా క్లయింట్లు పేర వారు తి 7.12.1931, 30.10.1982 తేదీలు గల క్రయ అగ్రిమెంట్లు వ్రాయించి, క్రయ ప్రతిఫలంలో మంది మా క్లయింటు వల్ల రు. 18,87,000 లు అక్షరాలా పద్దెనిమిది లక్షల ముప్పైఏడువేల రూపాయలు సొమ్ము తీసుకుని యున్నారు. ఈ ప్రకారం సొమ్ము తీసుకుని వదరు కన్నయ్య కావు వగయిరాలు మా క్లయింటు పేరవిక్రయ డస్తూవేజ్ వ్రాయించి యివ్వక కాలయాపన చేయుచూవున్నారు. ఇందువిషయమై వారికి మా క్లయింటుకు మధ్య నోటీసులు కూడా జరిగినవి. అనంతరమైన ఎడం మా క్లయింటు వారిపైని కోర్టులో దావాలు కూడా తీసుకోదలచినారు. కాబట్టి పైని తెల్పిన 150 ప్లాట్లును గూర్చి ఎవరైనా నూర్రి దేగలకనకయ్య కావు వగయిరాలతో ఎట్టి వ్యవహారములు జరిగించుటకు ప్రయత్నించరాదనిన్నీ, అట్లు చేసినవిడంపన్నపోవుదురనిన్నీ, మా క్లయింటు హక్కులు ఎట్టి విధముగాను భంగపడ జాలవనిన్నీ ఎల్లర్కు తెలియపరచడమైనది.

(Sd.) A. L. Narasimha Murty,
A. S. Ramachandra Murty,
Advocates, Kakinada.
Counsel for the Salaried Employees Cooperative House Building Society Limited, No. C. 725, Kakinada.

కాకినాడ, 23—1—1983.


పెండ్లి ముందు, తరువాత
వృద్ధిగతగుణములకు శక్తియనైనజీవితమునకు ఆరోగ్యమునకు, యౌవనమునకు ఉత్తమ ఔషధచేయుదురు.
భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్
Dr. RAI (GOVT. REGD.)
ఉ. 8.00 నుండి 1 గం. వరకు సా. 4 నుండి రాత్రి 8 వరకు
ఆదివారం సెలవు లేదు.
రాయ్ మెడికల్ హాల్
ESTD (1950)
మనోహర్ టాకీస్ సమీపం సికింద్రాబాద్-3 ph: 76795

మూలంలో పన్ను రాబట్టడం తప్పనిసరి
మీరు ఈక్రిందివాటిని చెల్లిస్తూంటే
★ జీతాలు
★ రు. 1000/— కు మించి వడ్డీని క్రెడిట్ ద్వారా లేదా వేరే విధంగా (సెక్యూరిటీలపై వడ్డీ గాకుండా)
★ కాంట్రాక్టరు లేదా సబ్‌కాంట్రాక్టరుకు సొమ్ము క్రెడిట్ ద్వారా వేరే విధంగా చెల్లిస్తూంటే (కాంట్రాక్టువిలువ రు.10,000/— లకు మించి వున్నపక్షంలో)
★ లాటరీల నుండి లేదా క్రాస్‌వర్డ్ పజిల్స్ నుండి గెలుపొందిన సొమ్ము రు. 1000/—లకు మించివున్న దానిపై, లేదా గుర్రపు పందాల నుండి పొందిన సొమ్ము రు. 2,500/— లకు మించి వున్న దానిపై,
★ నాన్—రెసిడెంట్‌కు చెల్లించే ఇతర సొమ్ము (సెక్యూరిటీలు, లేదా డివిడెండ్లపై వచ్చే వడ్డీ గాకుండా)
మీరు ఈక్రింది అంశాలు పాటించాలి
★ అనుమతించు రేటు ప్రకారం పన్ను రాబట్టాలి.
★ రాబట్టుకోబడిన పన్నును గడువులోగా ప్రభుత్వ ఖాతాకు జమ కట్టాలి.
★ పన్ను రాబట్టిన వివరాలు తెల్పుతూ సరైన స్టేట్‌మెంటును మీ ఐ.టి.ఒ. వద్ద దాఖలు పరచండి.
మీ బకాయి సొమ్మును సకాలంలో చెల్లించండి. సకాలంలో సొమ్ము చెల్లించనిచో జరిమానా విధించబడవచ్చును.
ఇతర వివరాలకు మరియు సలహాలకు కమీషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ ఆఫీసులోని ఐ. టి. ఒ.ను గాని లేదా పి. ఆర్. ఒ.ను గాని సంప్రదించండి.
డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్, (రిసర్చ్, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్) ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంటు, న్యూఢిల్లీ—110001 davp 82/536

GRAM: SHAMABEEDI
PHONES 3311 3877
కుంచి అకు మిఠాయి సుగంధమైన పొగాకు తో మా నివ్వెరు పైన పరిచారల చేత మా స్వయం సర్వేక్షణ ద్వారా తయారు చేయబడినది. మీ పట్టణము కు త్వరలో వస్తున్నది. ఒక్కసారి వాడి అపూర్వమైన రుచి పొందండి!
SHAMA BEEDI 1ST QUALITY TRADE MARK
K. RASEED AHMED & KHAN & SONS
షామా బీడీలు
SHAMA
BEEDI FACTORY WARANGAL (A.P.)
TRADE MARK REGD. NO. 297599


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna. - Phones: 36992, 35867.

# ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972


## గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. పుష్య మాఘయుగళీభూత బ. విదియ: ఆదివారం

1983వ సం. జనవరి 30 : ఆదివారం, బ. విదియ : రా. 8.45, మఘ : రా. 1.14 వర్జ్యం: వ 2.34 మొదలు 3.59 వరకు.

1983వ సం. జనవరి 31: సోమవారం, బ. తదియ : సా 5.41, పూ. ఫ : రా. 11.02, వర్జ్యం : వ. 8 30 మొదలు 9.57 వరకు. తె. 5.45 మొదలు

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. పుష్య మాఘయుగళీభూత బ. విదియ : ఆదివారం

## కాంగ్రెసు పునర్నిర్మాణమా ?

కాంగ్రెసు [ఇందిర] పార్టీ వారు మరొక కామరాజ - పథకాన్ని మొదలు పెట్టారన్న మాటలు వినవడుతున్నాయి. శ్రీ సీతారామ్ కేసరి మంత్రి పదవిని వదులుకుని పార్టీ పనులలో నిమగ్నులవబోతున్నారుట. శ్రీ త్రిపాఠీకి ఒక వింత పని కల్పించారు - ఆయన శ్రీమతి గాంధీ విధులని కొన్నిటిని స్వీకరిస్తారుట కాని శ్రీమతి గాంధీయే పార్టీ అధ్యక్షురాలుగా ఉంటారుట. పండిత నెహ్రూ కాలంలో కామరాజ - పథకం వచ్చినప్పుడు అది ఆయనకి ఇష్టంలేని వారిని వదిలించుకొనటానికి ప్రవేశపెట్టిన ఉపాయమే అని అతిత్వరలో తెలిసిపోయింది. అయితే, అప్పటిలో ఆ పథకానికి కొంత కొత్తదనమయినా ఉంది. శ్రీమతి గాంధీ ఇప్పుడు చేయిస్తున్నదంతా ఎవరికీ నమ్మకం కలిగించేట్లుగాలేదు. కాంగ్రెసు [ఇందిర] పార్టీలో ఆమె తప్ప ఇంకెవరికీ ఎటువంటి ప్రాముఖ్యమూలేదన్న యదార్థాన్ని గుర్తించని వారు ఉండరు. [అసలు ఇదే ఒక్క గొప్ప విషయం అనుకునేవారు చాలా మంది ఉన్నారు. నిరంకుశమయిన అధికారం మీద తప్ప ఇతర వ్యవస్థల మీద నమ్మకంలేని వారి ఆలోచనలు ఈ విధంగా కొనసాగటంలో ఆశ్చర్యం ఏమీలేదు.] కీ॥ శే॥ సంజయ్‌గాంధీ కాని, శ్రీ రాజీవ్ గాంధీగాని వార్తలలో అధికంగా కనిపిస్తే దానికి కారణం శ్రీమతి గాంధీ పలుకుబడి ఒక్కటే. ఆమె కొంతకాలంగా పనికట్టుకుని కాంగ్రెసుపార్టీని నాశనంచేస్తూ వచ్చారంటే అతిశయోక్తిగా తోచవచ్చుకాని ఆ ఆరోపణలో చాలా నిజం ఉందని అంగీకరించాలి. 1969 లో శ్రీ సంజీవరెడ్డి నామినేషన్ కాగితాల మీద సంతకాలు పెట్టి కీ॥ శే॥ గిరిని గెలిపించటం ఆమె కాంగ్రెసు పార్టీకి తీసిన దెబ్బలలో పెద్దది. పండిత నెహ్రూ తన కుమార్తెని ఎంత పయికి తీసుకురావాలని ప్రయత్నించినప్పటికీ శ్రీమతి గాంధీవలే మొహమాటాలువదులుకుని ప్రవర్తించలేదు. రాజకీయ పక్షాలలో కూడా ప్రజాస్వామ్యం ఉండాలన్న సిద్ధాంతానికి ఆయన ఎంతో కొంత విలువ ఇచ్చే వారు. శ్రీమతి గాంధీ పద్ధతి వేరు, ఆమె నిర్మొహమాటంగా తమకి ఇష్టంలేని వారిని పార్టీని వదిలేట్లుగా చేశారు, తమ కుమారులకి పట్టంకట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు, పూర్తి విధేయతని ప్రదర్శించే వారికి తప్ప ఇతరులకి పదవులు ఇవ్వటం లేదు. 1975 లో తమ ఎన్నికల కేసు పోయిందని శ్రీమతి గాంధీ అత్యవసర పరిస్థితిని ప్రవేశపెట్టారు. అంత తేలికగా ఎమర్జెన్సీ అమలు రావటం భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో తెలుపుతుంది. తమ ప్రయోజనాలని కాపాడుకొనటానికి ఆమె ఇంత పని చెయ్యగలిగినప్పుడు కాంగ్రెసు పార్టీ నిర్మాణం విషయమయి జాగ్రత్తలు తీసుకుంటారని అనుకొనటం వాస్తవిక దృష్టిని ప్రదర్శించదు. శ్రీమతి గాంధీ చిన్నప్పటి నుంచీ రాజకీయాలలోనే నిమగ్నురాలయి ఉన్నప్పటికీ ఆమె సాధించిన విజయాలు ప్రచారం ద్వారానే అధికంగా సాధ్యం అయినవని అంగీకరించాలి. గరీబీ హటావ్, బలహీనవర్గాల ఉద్ధరణ మొదలయినవి దేనికి ఇంపుగా ఉండే నినాదాలు. ఇంతకి ముందే ఎన్నో సారులు ఎందరో హెచ్చరించినట్లు ఒక వ్యక్తి మీద మాత్రం ఆధారపడే సంస్థ లేదా వ్యవస్థ ఏదీ అభివృద్ధి చెందలేదు. శ్రీమతి గాంధీ దేశానికి ప్రధాన మంత్రిగా ఉంటున్నారు. ఆమె విధానాలు బాగా ఉంటేనే సత్ఫలితాలు రాగలవు. అధికారులు, రాజకీయాలలో అనామకులనతగిన వారు, ఏ మాత్రం మంచి పేరులేని వారి ద్వారా పరిపాలించటం ఏకాలానికీ సరిపోదు, ఇరవయ్యవ శతాబ్దానికి అసలే సరిపోదు.

## అఖిలభారత స్థాయి నాటక, నాటికపోటీలు

విజయవాడ, జనవరి 29: శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తి మెమోరియల్ నాటక పరిషత్ ఆధ్వర్యములో విజయవాడలో ఏప్రిల్ 14, 15, 16, 17, 18 తేదీలలో అఖిలభారత స్థాయిలో నాటక, నాటికల పోటీలు జరుపబడును. స్థానిక సమాజములకు విజయవాడ పరిసర ప్రాంత సమాజములకు ఈ ప్రకటన పర్తించదు. పాల్గొనగోరువారు దరఖాస్తు పత్రములను కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తి మెమోరియల్ నాటక పరిషత్, కేర్ ఆఫ్ స్వదేశీ ఖాదీ భండార్, ఏలూరు రోడ్డు, విజయవాడ :520002 నుండి పొందవచ్చును. దరఖాస్తు పత్రములు చేరుటకు ఆఖరుతేది ఫిబ్రవరి 20. ఈ పరిషత్తు ది వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ లిమిటెడ్ వారి సౌజన్యముతో నిర్వహింపబడును.

# వెనుకటి పాలనలో 3 మంచి పథకాలు

ఇందిరా కాంగ్రెసు బదేళ్ల పాలనలోను నలుగురు ముఖ్యమంత్రుల పాలనను రాష్ట్ర ప్రజల చవిచూచారు. 1978 ఎన్నికలకల్లా ఇందిరాకాంగ్రెసు వెగ్గలుందని ఎవరూ అనుకోలేదు. అయినా ఆపార్టీ మొత్తం 294 స్థానాలకుగాను 175 స్థానాలు గెల్చుకుంది. రాష్ట్రస్థాయి ఇందిరా కాంగ్రెసు నాయకత్వ వహించిన డాక్టర్ చెన్నారెడ్డి పేపీ లేకుండా ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన పాలనలో ఇతరపార్టీలకు చెందిన శాసనసభ్యులు ఇందిరా కాంగ్రెసులో చేరటం ప్రారంభమైంది. వెంటనే అందరూ అదిబలపు అనుకున్నారు, కానిఅది "వాపు"అనితర్వాత తేలింది. అసమ్మతి వర్గం విజృంభణతో చెన్నారెడ్డి గద్దె దిగవలసి వచ్చింది. తర్వాత కేంద్రం నుంచి దిగుమతి అయి అంజయ్య అసమర్థపాలన" పేరుతో తొలగించబడ్డారు. ఆ తర్వాత గద్దె నెక్కిన ఎం. ఎల్. సి. భవనం వెంకట్రాం కూడా అసమర్థ పాలనపేరుతోనే తప్పుకోవలసి వచ్చింది. తర్వాతముఖ్యమంత్రిపదానికోసం జనార్దనరెడ్డి కోనప్రభాకరరావు మధ్య రసవత్తరమైన "డ్రామా" జరిగాక తిరిగి కేంద్రం నుంచివిజయభాస్కరరెడ్డి దిగుమతి అయ్యారు. విజయభాస్కరరెడ్డి చాలా తక్కువ కాలంలో మూడుమంచి పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు.

### 1 సేద్యపు విద్యుత్ రాయితీ

వ్యవసాయానికి ఉపయోగించే విద్యుత్ వాడకం మీద చార్జీనితగ్గించాలని రైతులు సుమారు దిశాబ్దకాలం నుంచి చేస్తున్న ఆందోళన చివరకు విజయభాస్కరరెడ్డి హయాంలోనేపరిష్కారమైంది. రాష్ట్రంలో వ్యవసాయానికి విద్యుత్‌వాడే వేలాది రైతులకుప్రయోజనం చేకూరే విధంగా ఆయన సేద్యపు విద్యుత్ రాయితీని ప్రకటించారు. ఈ రాయితీవల్ల రైతులు ఇకముందు విద్యుత్ చార్జీని మీటర్‌రీడింగ్ ప్రకారం కాకుండా మోటార్ల హార్స్ పవర్ ప్రకారం చెల్లిస్తే సరిపోతుంది. సంవత్సరానికి హార్స్‌పవర్‌ఒక్కంటికిఎంత కరెంట్ వాడకున్నా 50 రూపాయిలు చెల్లిస్తే సరిపోతుంది. 1981లో అంజయ్య ఈ రాయితీని ప్రకటించినా ఆయన అమలు పర్చలేక పోయారు. యీ రాయితీవల్ల రైతులు విద్యుత్ చార్జీ భారం కనీసం 50 శాతం తగ్గుతుంది' ముఖ్యంగా వెనుకటి ప్రాంతాలకు చెందిన రైతులకు సబ్ మెర్సిబుల్ మోటార్లు వాడే రైతులకు దీనివల్ల 60 శాతం ప్రయోజనం ఉంటుంది. తాము ఆశించిన దానికంటే ఎక్కువ రాయితీని విజయభాస్కరరెడ్డి ప్రకటించినందుకు రాష్ట్ర రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తోంది. ఈ రాయితీ 1982 నవంబరు నుంచి అమలులోకి వచ్చింది.

### 2 మధ్యాహ్న భోజన పథకం

దేశంలో తొలిసారిగా ప్రాథమికవిద్య నభ్యసించేవిద్యార్థులకు మధ్యాహ్నభోజనం పెట్టే పథకాన్ని ప్రవేశపెట్టినవు నత తమిళనాడు అన్నా డి. ఎం. కె. ప్రభుత్వానికి చెందగా తర్వాత స్థానం విజయభాస్కరరెడ్డి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దక్కింది. మొదట ఈ పథకాన్ని మనరాష్ట్రంలో ప్రవేశపెట్టడం సమంజసకు కాదా అన్న విషయంపైఅనేక తర్జన భర్జనలు జరిగాయి. అప్పటి ఆర్థిక శాఖ మంత్రి కోనప్రభాకరరెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈపథకాన్నిచేపట్టడంకష్టసాధ్యమన్నారు. అయితే భవనం వెంకట్రాం ధైర్యంచేసి ఆయన ఆధ్వర్యాన జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు కొద్ది సేపట్లో ముగుస్తాయనగా అక్టోబరు రెండో తేదీనుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక విద్య నభ్యసించే వారికి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించి అటు ప్రతిపక్ష సభ్యులను ఇటు పాలకపక్ష సభ్యులనుఆశ్చర్యపర్చారు. అయితే ఆ పథకాన్ని అమలు పర్చేలోగా ఆయనగద్దెదిగవలసివచ్చింది. ఆయనతర్వాతతిరిగిమధ్యాహ్న భోజన పథకం ఖర్చుతో కూడినదంటూ కొందరు వాదించటం ప్రారంభించారు. అయినా విజయభాస్కరరెడ్డి లెక్కచేయకుండా నవంబర్ 14వ తేదీనుంచి ఈపథకాన్ని ప్రారంభించారు. బడుగు వర్గాలవారి నుంచి ఈ పథకం పట్లమంచిపేరు లభించింది. ఆర్థిక పరిస్థితుల కారణంగా బడికి వెళ్లలేని అనేక మంది విద్యార్థులకు ఈ పథకం మేలు చేసింది. రాష్ట్రంలో 65 లక్షల మందికి ఈ పథకం వర్తిస్తోంది. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నా పథకం విజయవంతంగా కొనసాగుతుంది.

### 3 సబ్సిడీ బియ్యం

ధాన్యాగారంగా పేరుపొందిన ఆంధ్రప్రదేశ్‌లో బియ్యంధర సామాన్యుని అందుబాటులో లేక పోవటంవల్ల ప్రజల్లో చాలా కాలం నుంచి అసంతృప్తి చోటు చేసుకుంది. మన రాష్ట్రం సంచితధాన్యం దిగుమతి చేసుకుంటున్న తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం మనకంటే తక్కువ ధరకుబియ్యంఅమ్ముతుంటే మనరాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందా అంటూ కొందరు ప్రశ్నించటం కూడాజరిగింది. అయినా ఏ ముఖ్యమంత్రి ఈ విషయాన్ని పట్టించుకోలేదు. చివరకు విజయ భాస్కరరెడ్డి ఈ విషయాన్ని విపులంగా పరిశీలించి సబ్సిడీ బియ్యం పథకాన్నిప్రారంభించారు. ఈ పథకం ప్రకారం బడుగువర్గాలవారు వాడే ముతకరకం బియ్యం కిలో 190 పైసలకు లభిస్తాయి నాణ్యమైనబియ్యం 220పైసలకు లభిస్తాయి' ఈ సబ్సిడీ బియ్యం పథకం బడుగు వర్గాల వారిని మధ్యతరగతి వారినివిశేషంగాలక్షించింది. 250 నుంచి 300 పైసలు పెట్టినా లభించని బియ్యం 190 నుంచి 220 పైసలకు లభించటం వారి ఆనందానికి కారణమైంది. చాలాకాలంగా నివాదంగా మిగిలిపోయిన "రెండు రూపాయిలకు కిలోబియ్యం" పథకంచివరకు" విజయయునై" పాలనలో విజయవంతంగా ప్రారంభమైంది. విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రి పదవిని నిర్వహించి నిండా మూడు నెలలు కాకపోయినా మూడు మంచి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలఆదరాభిమానాలను చూరగొన్నారు.

— పి.ఎస్.ఎన్. మూర్తి

# శాసనమండలిని రద్దుచెయ్యాలా? వద్దా?

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర శాసనమండలి ఆవశ్యకతను గురించి చర్చ ప్రారంభమయినది. తెలుగుదేశం శాసనసభాపార్టీ సమావేశంలో ప్రథమంగాశ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఈ వాదనను లేవనెత్తారు. అయితే ఆయన అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ఖండింపలేదు. సమర్థించలేదు. కానీ తెలుగుదేశంలోని కార్యకర్తలందరిలో సమర్థన అభిప్రాయం దనడంలో సందేహంలేదు.

గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతున్న సమయంలో ఈఅంశాన్నిశాసనమండలిలో పలువురుప్రస్తావించడంతో చర్చ ఆసక్తికరమైన పలువురుపాల్గొనగింది. శాసనమండలి రద్దువల్ల ప్రతిపక్ష సభ్యులు విముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

శాసనమండలి యొక్క అవసరం, పాత్రలపై విస్తృతిక చర్చ జరపాలనే ఉద్దేశ్యం తెలుగుదేశం వారిలో కలిగితే మంచిదే. ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత పటిష్టం కావడానికి, శాసన నిర్మాణం సాధిగా జరగడానికి అనువుగా నిర్ణయాలను తీసుకొనడంలోఆశ్చే పించవలసిన అవసరం లేదు. అవసరమయితే ఈ విషయంలో కేంద్రంతో పోరాటానికయినా వెనుకాడడానికి సందేహింపనవసరం లేదు.

కానీ నేడు శాసన మండలిలో తెలుగుదేశానికి సరయిన ప్రాతినిధ్యం లేని కారణంగా, ఆధిక్యత సంపాదించాలంటే కనీసం నాల్గు సంవత్సరాల పాటు వేచియుండవలసినందున పార్టీ ప్రయోజనాల దృష్ట్యా శాసనమండలి రద్దు కోరడం బాధాకరం. కేవలం పార్టీకనయిన, తాత్కాలికమైన ప్రయోజనాలు ఆశించి ప్రజాస్వామ్య సంస్థల మనుగడ గురించి నిర్ణయించడం భావ్యం కాదు.

కేవలం ఏడు రాష్ట్రాలలోనే శాసన మండలి ఉన్నది. అత్యధిక రాష్ట్రాలలో శేసందున రద్దు పరచాలని వాదించడం కూడా సహేతుకం కాదు. రాజ్యాంగ నిబంధనల మేరకు శాసన సభ్యులలో మూడవ వంతుకు మించకుండా, 40మంది సభ్యులకు తగ్గకుండా శాసన మండలిని ఏర్పాటు చేయాలి. ఆ నిబంధనల మేరకు అనేక చిన్న రాష్ట్రాలలో శాసనమండలి ఏర్పాటు చేయడం వీలు గాదు. పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో మాత్రం ఒక దశాబ్దం క్రితమే రద్దుచేశారు. ప్రస్తుతం మండలులు ఉన్న తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాలలో జనాభా దేశ జనాభాలో మూడింట రెండవ వంతు వరకూ ఉంటుంది. అంటే దేశంలో అత్యధిక ప్రజల ప్రతినిధులు శాసనమండలిలో యున్నారని గుర్తించాలి. ప్రజా ధనం పొదుపు పేరుతో ప్రజాస్వామ్య సంస్థలను రద్దు చేయాలనడం కూడా భావ్యం కానేరదు. నేడు శాసన సభలో, పార్లమెంటులలో చర్చలు సామాన్య ప్రజలకు వృథాగా కనిపిస్తున్నాయి. కేవలం పార్టీప్రయోజనాలు, శాసన నిబంధనలపై చర్చలేక్కువగాకనిపిస్తున్నవి. అందుకని రద్దు పరచమనడం సబబు కాగలదా?

మన దేశంలో పలె ప్రజాప్రతినిధులకు సామాన్య పౌరుని జీవన ప్రమాణం కన్నా అత్యధికంగా బత్యాలు, జీతాలు పొందుతున్నవి. ప్రసంగంలో ఎక్కడా కానరావు. అందుచేత అందరి ప్రజా ప్రతినిధులపై భర్తృ పెడుతున్న ప్రజాధనాన్ని తగ్గించి, పొదుపు చేయడానికి అవకాశం ఉన్నది.

తమకు అధిక్యత లేదనే భావంతో ఒక ప్రజాస్వామ్య సంస్థను మాయం చేయాలనుకోవడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధం. అదే విధంగా శాసనసభలో తమకు ఆధిక్యత లేనందున, కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన అభ్యుదయకార్యక్రమాలకు ఆటంకంగా యున్నదని, దానిని రద్దుపరచాలని కాంగ్రెస్ (ఐ) సభ్యులు కోరితే హర్షింపగలమా?

శాసనసభలోని అవేకాలను, తొందర పాటులను సరిదిద్దడానికి శాసన మండలి అవసరమని పెద్దలు భావించారు. వివిధ రంగాలలో నిష్ణాతులయిన వారి అభిప్రాయాలనుగూడా శాసన నిర్మాణంలో పరిగణించే అవకాశం కల్గించడానికి ఉద్దేశించారు.

అయితే దురదృష్టవశాత్తు 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలతో తిరస్కరింపబడిన రాజకీయ వాదులకు దొడ్డిదారిలో అధికారంలో ప్రవేశం కల్పించడానికి శాసన మండలిలు వేదికలయినవి. స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు కేంద్రాలయినవి.

ఒక ప్రజాస్వామ్య సంస్థ ఆశించిన ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేస్తున్నందున రద్దు పరచాలనుకోవడం వివేకం కాజాలదు. తిరిగి సరయిన విధంగా తీర్చి దిద్దడం విజ్ఞుల లక్షణం. నేడు తెలుగుదేశం పార్టీకి మంచిఅవకాశం లభించింది. శాసన మండలిని పార్టీ ప్రయోజనాలకు వేదికగా భావించగా వివిధ రంగాలలో విజ్ఞులయిన వారి వేదికగా రూపొందియవచ్చు. ఈ విషయాలను ఆవేశాలకు, సంకుచిత దృక్పథాలకు తావివ్వక ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రయోజనాల దృష్ట్యా శాసన మండలి పాత్ర, ఆవశ్యకతపై మరింతగా విజ్ఞానదాయకమైన చర్చ జరుగగలదని ఆశించాలి.

— చలసాని నరేంద్ర

## మండుతున్న నూళ్ల ధరలు

ఆర్యా శాసనసభ ఎన్నికలకు ముందు. ఇప్పటిధరలతో పోల్చితే, ముతక మధ్య, సన్నరకము నూళ్ల ధరలు క్రమముగా 20, 25 మరియు 30 శాతమువరకు, పెరిగిపోయినవి. అయితే నూలుకు ముఖ్యమైనమడి పదార్థమైన దూదిధరలు కూలీలు, విద్యుచ్ఛక్తిధరలు తదితర ఖర్చులు మాత్రం యథాతథంగా వుంటువున్నవి. ప్రస్తుతం తమిళనాడులో అమల్లోవున్న 30 శాతం విద్యుచ్ఛక్తికోతను అధారముగాతీసుకొని నూలు పుట్టత్తిదారులు వ్యాపారస్తులు దళారులు నూలుధరలను కనివిని ఎరుగనివిధంగా పెంచగలిగినారు.

రాయలసీమలో కరువుఏర్పడిన ఫలితముగా చేనేతపారిశ్రామికులు ఉత్పత్తిచేసిన వస్త్రములు విరుదలకాకపోయి, ఆర్థికఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. ధరల పెరుగుదలవల్ల చేనేత పారిశ్రామికులు ఉత్పత్తిమానడమో లేక కొనసాగించడమో అన్న అర్థం కాదిపరిస్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు. పరిస్థితులిట్లేకొనసాగితే తప్పనిసరిగా ఉత్పత్తి ఆపవలసివస్తుంది. తద్వారా వేలాది చేనేతకార్మికులు ఉపాధి కోల్పోవుప్రమాదము ఎర్పడగలదు. కాబట్టి, చేనేతకార్మికులు మరియు పారిశ్రామికులక్షేమము దృష్టిలోవుంచుకొని ముడిసదార్థముల ధరలతో సంబంధము లేనివిధంగా, అదుపుతప్పి అక్రమంగా పెరిగిన నూళ్లధరలను పాత స్థాయికితగ్గించి అమ్మకము చేయవలసిందిగా, నూలుమిల్లులను అదేకోరవలసిందిగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారిని వ్రత్రికాముఖంగా విజ్ఞప్తి చేయుచున్నాము.

వి. అదోని హ్యాండ్‌లూమ్ మాస్టరు వీవర్స్ అసోసియేషన్, సారథిఅధ్యక్షుడు, ప్రెసిడెంటు.

## సదుపాయము

ఆర్యా, 17.1.83 నాడిన ఉదిత నదుపాయము అనే లేఖని చదివి చాల సంతోషించినాము. శ్రీ జి వి ఎల్. ఎన్. స్వామిగారు తలపెట్టిన చిన్నపేవ అభినందింప తగినదే. ఎక్కడో ఉన్న దూర దేశాలవారికి శ్రీ స్వామిగారు తగిన సదుపాయము చేయగలరన్న ఆశాభావములో వున్నాము. ఈ సదుపాయము అన్ని రాష్ట్రవాసులు, ప్రవాసము వారు ఉపయోగించుకోగలరు.

ఇల్లిందల రామయ్య, దర్శిరోడ్డు, (గౌహతి) అస్సాము.

## నమ్మశక్యమా?

ఆర్యా జనవరి 21వ తేదీ 'ఆంధ్రపత్రిక'లో తెలుగుభాషకి గౌరవస్థానం లభిస్తుందా ? విశాఖలో విద్యాధికుల చర్చలు అనే శీర్షికన, "అక్కినేని తమిళ ప్రసంగం"— అమెరికా టి. వి.లో ప్రసంగించదమన్న సమయంలో ప్రసంగించారని ఒక తెలుగు విద్యావేత్త వాపోయారని వ్రాసారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు శ్రీలంక వెళ్ళినపుడు అక్కడ తమిళులు "తమిళ దేవదాసు" చిత్ర విజయోత్సవాన్ని పురస్కరించుకొని అక్కినేనిని సన్మానించి, ఆయన తమిళంలో మాట్లాడమని వారు పట్టుపట్టగా ఆయనకి తమిళ భాష రాక మాట్లాడటానికి చాలా ఇబ్బంది కలవలసి వచ్చినదని ఒకసారి అన్నారు. ఆ విధంగా తమిళ భాష సరిగా రాని ఆయన అమెరికా వెళ్ళి అక్కడ టి.వి లో తమిళంలో ప్రసంగించారనటము ఏ మాత్రం నమ్మశక్యంగాలేదు. అయినా ఆయన నటించిన ఎన్నో తమిళ చిత్రాలు శత దినోత్సవాలు జరుపుకొన్నాయి. ఆయన నటించిన దేవదాసు (తమిళం) సంవత్సరం ప్రదర్శింపబడింది. ఇదివేరే విషయం.

ఆయనను ఆదారాలు లేకుండా "అక్కినేని తమిళంలో ప్రసంగించారని", అందుకే తెలుగు భాషా పోషణ కుంటువడిందని అనటం ఏ మాత్రం బాగోలేదు.

వి. వి. రమణ, సత్యప్రసాద్, నాగిరెడ్డి, రాజా, రమేష్ సత్యనారాయణరెడ్డి, జంగారెడ్డిగూడెం, (ప॥గో॥)

## రాజకీయ అజ్ఞానులు

ఆర్యా, కిర్లాటకలో భారతీయ జనతాను ఒంటరిగా వెలివేసి పోటీచేసిన వామపక్షజనతాక్రాంతిరంగాదికూటమికి 102 స్థానాలు వచ్చాయి ప్రభుత్వస్థాపనకు 11 స్థానాలు తగ్గుతాయి. బి. జె. పి కి 18 స్థానాలు వచ్చాయి. జనతా క్రాంతిరంగకూటమివారు బి. జె. పి. మద్దతుకోరారా ? ముందుగానే తాము మద్దతునిస్తామనీ, మంత్రివర్గంలో చేరమనీ ప్రకటనయిచ్చి గవర్నరునుకలిసి లిఖితపూర్వకంగా వ్రాసియిచ్చారు. మొన్న హిమాచల్‌ప్రదేశ్‌లో 29 స్థానాలుపొందిన బి జె.పి.కి 2 స్థానాలు పొందిన జనతా మద్దతుకోరకపోగా, బి.జె.పి కంటే కాంగ్రెసు(ఐ)యే నయమన్నది. నాన్‌కాంగ్రెసుగవర్నమెంటు స్థాపించబడాలనే రాజకీయకండూతితో బి జె.పి. తొందరపాటుతనం బయట పెట్టుకుంది. ఉపముఖ్యమంత్రిపదవి కూడా కోరలేదు. ఈ దేశంలో సకల రాజకీయపక్షాలూ బి.జె.పి. ని వెన్నుపోటుపొడవడానికి సర్వదాసంసిద్ధం. ఆత్మగౌరవంలేకుండా సహాయంచేయడం. ఇతరులతో నయవంచితులుగాబడి కార్యకర్తలను అవమానపరిచేపద్ధతి అనుసరించడం కేంద్రనాయకత్వంలోని బలహీనతకు, రాజకీయఅజ్ఞానానికి నిదర్శనం ఇటూర్నాటకలో బి జె.పి. మద్దతుపొందుతున్న జనతా ఢిల్లీ కాన్ఫెడరేషనుఎన్నికలలో బి. జె. పి. కి పోటీగా ప్రచంటుకట్టడమే ఇందుకు ప్రబలనిదర్శనంకాదా ?

వి. శ్యామల, దాట్రాయి, (కృష్ణా)

## లేఖలు




# యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

### 32 వ సర్గ

రాక్షసేంద్రస్తు తైస్సార్థం
మంత్రి భిర్భీమ విక్రమైః
సమర్థయామాస తదా
రామకార్య వినిశ్చయమ్ 41

సభలో ఉన్న మంత్రులు పరాక్రమంలో ఆ రాజుకి తగినవారే. వారితో రాక్షస రాజు రామకార్యం గురించి చర్చించాడు.

అవిదూర స్థితాన్ సర్వాన్
బలాధ్యక్షాన్ హితే షితః
అబ్రవీత్కాల సదృశో
రావణో రాక్షసాధిపః 42

చుట్టూచేరికూర్చున్నారా సేనాపతులంతా. తన మేలు కోరేవారే అందరున్నూ. అందుకు సందేహంలేదు. సాక్షాత్తు యమధులాగా ఉన్నాడా సమయములో రక్కసుల రేడు రావణుడు. దగ్గరిచేరి చుట్టూ ఉన్న ఆ సైన్యాధ్యక్షుల్ని చూసి ఇలా అన్నాడు.

శీఘ్రం భేరీనినాదేన
స్ఫుటకోణహతేనమే
సమానయధ్వం సైన్యాని
వక్తవ్యంచ న కారణం

భేరీ ధ్వనులతో నా సైన్యాలన్నీ త్వరగా రప్పించండి. కారణంమాత్రం చెప్పకండి.

తత స్తద్భేరి ప్రతి గృహ్య త్విదో
బలాధిపాస్తే మహాదత్మనోబల
సమానయంశ్చైవ సమాగమం
న్య చేదయన్ భర్తరి యుద్ధకాంక్షిణి॥

రావణుని మాట విని అలాగే అన్నారు సైన్యాధిపతులు. యుద్ధకాండ ఉన్న రావణుడికి సైన్యాలను అక్కడ ఉన్నటు రప్పించి చెప్పారు తురంగ బలాలు వచ్చాయని.

ఇది 32 వ సర్గ

[సశేషం]

# దినఫలం

30-1-1983 ఆదివారం
శక నం. 1904 మాఘం- 10

• మేషం. విశ్రాంతి తీసికొందామను కొన్నా తీరికచిక్కనిదినం. అవకాశవాదులు చుట్టూచేరుతారు జాగ్రత్త. ప్రవాహంగంలో మీ మాటకు అనుకూలత చేకూరుతుంది.

• వృషభం - ప్రజ్ఞావంతులకు సదవకాశాలలభిస్తాయి సాహితీరంగంలో అనుకూలమైనఅవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యంలో పొరపాటుఏర్పడవచ్చు.

• మిథునం - గ్రహించండి. పెద్దల వలన బంధువులవలన మేలుచేకూరుతు గమనించగలరు. ఒకానొకవిషయంలో ప్రయాసతో కార్యసాధన చేకూరగలదు.

• కర్కాటకం - ఆదాయమున్నది. వస్తు పేకరణలో విలంబనంజరుగవచ్చు. ముఖ్యబంధువులమూలాన శుభవార్తా శ్రవణమున్నది.

• సింహం - వ్యాపారరీత్యా కొందరు ప్రయాణంచేయనున్నారు. బంధువులను కలిసికొనుటకు అవకాశాలు ఏర్పడగలవు. భూమికొనాలనే ప్రయత్నం కూడ చెప్పదగినదినం.

• కన్య - అపూర్వంగా ఒకానొక వస్తువును సేకరించుకొనగలుగుతారు. మర్యాదస్తులపరిచయం ఏర్పడనున్నది.

• తుల- ఆదాయం అవ్యయసూచి, వృత్తిఉద్యోగాలందు ప్రగతి. మాతన మిత్రగోష్ఠి యిత్యాదివిషయాలలో చొరవ ఏర్పడగలదినం.

• వృశ్చికం - చక్రితాగౌరవంగాని, ప్రవాహంగంలో అంతస్తు పెరుగుటగాని, సభామూలకంగా గౌరవాభివృద్ధి కీలుగలదినం.

• ధనుస్సు - మీ యాలో ధనలాభస్థాయి, మీ బంధువులనుండి శుభవార్త లందటం. నూతనవిషయాలు తెలిసికొనుటకు అవకాశంచేకూరటం గమనిస్తారు.

• మకరం - దాంతాలంగా జరుగక నిలిచిన ఒకానొకవ్యవహారం ఈదినం విజయవంతంకాగలదు. మాతనవిషయ పేకరణకు అవకాశమున్నది.

• కుంభం - దినాదాయానికి రాజకీయంగా మేలుచేకూరుటకు, సంతాన మూలంగా ఆనందం, బంధువులమూలంగా మేలుచేకూరుటకు అవకాశమున్నది.

• మీనం - దాంతాలంగా చేతికిరాని డబ్బు అనుకోకుండాలందటం. అవసరాలుతీరటం గమనించగలుగుతారు. కొందరకుదూరదేశప్రయాణానుకూలత చేకూరగలదని గ్రహించండి.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

# మలేరియా, డెంగూ, మెదడువాపు నివారించే బయోసైడ్

మదురై యూనివర్సిటీలో న్యూక్లియర్ బయాలజీ విభాగం అధిపతి శ్రీమతి కుంతలా జయరామన్‌కి అమెరికా వ్యవసాయశాఖ తాలూకు అంతర్జాతీయ సహకార, అభివృద్ధి విషయాల కార్యాలయం 9,27 000 రూపాయల గ్రాంటు మంజూరు చేసింది. మూడేళ్ల పాటు కొనసాగించే ఒక పరిశోధనకు ఈ దనాన్ని వినియోగించటం జరుగుతుంది.

భారత, అమెరికా దేశాలలో వ్యవసాయ రంగంలో అత్యవసర పరిశోధన పథకాలనునిర్వహించే నిమిత్తం గత జూన్‌లో వాషింగన్‌లో జరిగిన ఇండో- అమెరికన్ ఉపసంఘం చేసిన



రీమోడల్ చేయబడిన మంత్రాలయం రోడ్డు స్టేషనుకు రిబ్బను కత్తిరించి ప్రారంభోత్సవం జరుపుతున్న రైల్వేశాఖ సహాయ మంత్రి శ్రీ జాఫర్ షరీఫ్. ఫొటోలో ఎడమవైపు చివరన దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ పి ఎన్. మెహిలే, కుడివైపు చివరన గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజరు శ్రీ ఎం. రాజారావు ఉన్నారు.

# నల్లగొండలో మంచినీటి కటకట ప్రారంభం: నిరాహారదీక్షకు కౌన్సిలర్ సంసిద్ధత

నల్లగొండ, జనవరి 29:

నల్లగొండ పట్టణంలో పేరుకు ముందే మంచినీటి బావులలో నీరు ఇంకి పోతున్నది. సుమారు 60 వేల జనాభ గల పట్టణం. ఈ మధ్యన కురువు వలన : పరిలంగా వల్లెలనుండి ప్రజలు వలస వచ్చి దిజలు. ఇతర కూలీ పనులు చేసి జీవిస్తున్నారు. సుమారు 15 సం॥ క్రితం నల్లగొండకు దొరెవ్లి వాగు నుండి మంచినీటి పథకం ఏర్పాటు చేశారు. ఆ నాడు రోజుకు 20 వేల జనాభ మాత్రమే వుండేది. అయినా ఆ నీటిలో ఫ్లోరిన్ అధిక శాతము వుండుట వలన పొదుపు ఎక్కువగా త్రాగటకు ఉపయోగించుడు. 1978 నుండి నల్లగొండకు ముప్పారం గ్రామం నుండి ఎత్తి పోతల పథకం ద్వారా మంచినీటి సౌకర్యం కల్గిస్తామని స్థానిక శాసన సభ్యులు శ్రీ గుత్తా మోహన రెడ్డి, చెబుతూ వచ్చి ఎట్టకేలకు శ్రీ భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా వుండగా ఈ పథకానికి శంకుస్థాపన చెయ్యడుమ్మ ఉందని, మంచినీటి సౌకర్య అభివృద్ధి చేస్తామని చేసిన ప్రకటన సుమారు ఇప్పుడు ప్రకటోటా చెప్పుకుంటున్నారు.

పట్టణానికి శాశ్వతంగా మంచినీటి కరువు నివారించాలంటే సాగర్ నీటిని ముప్పారంద్వారా నల్లగొండకురప్పించే పథకాన్ని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపై పూర్తి చెయ్యాలని ఎం.ఎల్.ఏ. జి. మోహనరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నల్లగొండ మున్సిపాలిటీకి నిధులు లేవని ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్ శ్రీ బిందా సాంబమూర్తి చెప్పారు.

నల్లగొండలో కొండవల్మా గిరకబావి, హైస్కూల్ బావిల నుండి ప్రజలు బిందె 50పైసల వంతున కొనుక్కొంటున్నారు. ఎడ్ల బండ్లపై రిజర్వులపై కారినడకన మహిళలు పురుషులు 2కి.మీ దూరం నుండి తెచ్చి మంచినీటి బిందెలను అమ్ముకొంటూ కొందరు బ్రతుకుతున్నారు. (ఐ.)

## ఆర్.ఎం.ఎస్. సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎం.ఎల్.ఎ. విజ్ఞప్తి

సంగారెడ్డి, జనవరి 29:

ఆర్. ఎం. ఎస్ సిబ్బంది కొర్కెలను పరిష్కరించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించి కలసిందని సంగారెడ్డి తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఏ శ్రీ ఎం. సంజీవరెడ్డి కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ యోగేంద్ర మక్వానాను విజ్ఞప్తి చేశారు.

అత్యవసర సేవలలో సిబ్బందిని పెంచి ఉద్యోగుల పని భారాన్ని తగ్గించాలని ఆయన కోరారు.

టౌన్ కో ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్లు, సిబ్బంది, పదితరులు తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగించారు. తమకు అరిగిన సన్మానానికి ఆయన సముచిత రీతిన సమాధానం యిచ్చారు.

శ్రీయుతులు జి. సి. నుర్వారాయుడు (బ్యాంక్ పైస్ పయిర్కెన్, డా॥ వి. తమల రావు, జి. వి. నరసింహం, యాదం వీరారెడ్డి, ఎం. రంగి సుబ్బయ్య ఉపన్యసించారు. కార్యక్రమాన్ని శ్రీ నుర్వారాయుడు వందన సమర్పణ చేశారు. (కం)

## ప్లీలాకౌల్ కారుకు నష్టం: విద్యార్థుల ఆగడం

న్యూఢిల్లీ, జనవరి 29:

విద్యాశాఖ సహాయమంత్రి శ్రీమతి ప్లీలాకౌల్ కారు ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థులు రాళ్ళతో కొట్టగా దెబ్బతిన్నది.

అధ్యాపకుల సమ్మెవల్ల మూడు నెలలకుపైగా మూతపడి ఉన్న ఢిల్లీ విశ్వవిద్యాలయాన్ని త్వరగా తెరవాలన్న కొర్కెపై వారు అమెతో చర్చలు జరిపి మంత్రి ఇంటినుండి వెళ్ళిపోయారు. కాసేపయ్యాక ఆ విద్యార్థులలో కొందరు తిరిగివచ్చి కారుపై రాళ్లు విసిరి వెడగొట్టారని అధికార వర్గాలు తెలియ చేశాయి. కారు మాత్రం దెబ్బతిన్నదని, ఎవరూ గాయపడలేదని పోలీసులు చెప్పారు. శేషు సమాధుచేసి నేరస్తులను పట్టుకోడానికి వారు యత్నిస్తున్నారు.

## హిమాయత్ నగర్ లో మరొక నామినేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29:

హిమాయత్ నగర్ నియోజక వర్గం నుంచి శాసనసభకు పోటీచేయడానికి శనివారం శ్రీ పి. అంజయ్య (ఇంది) ఒకటే నామినేషన్ వేశారు. నిన్న మరో ఇండిపెండెంటు శ్రీమతి కె. అంజమ్మ నామినేషన్ దాఖలు చేశారు.

## హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 29:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

| | |
|---|---|
| బియ్యం: | |
| సమారి పాతది | రు. 380.00 |
| కొత్తది | రు. 270.00 |
| సాంబారు పాతది | రు. 360.00 |
| కొత్తది | రు. 270.00 |
| హంస పాతది | రు. 260.00 |
| హంస కొత్తది | రు. 250.00 |
| గోధుమలు బస్సీ | రు. 330.00 |
| కర్నూలి | రు. 280.00 |
| జొన్నలు తెల్లవి | రు. 235.00 |
| పచ్చవి | రు 140.00 |
| మొక్క జొన్న | |
| లోకల్ | రు. 140.00 |
| రాగులు | రు. 120.00 |
| కజ్జలు | రు. 126.00 |
| అముదాలు | రు 318.00 |
| నువ్వులు | రు. 700.00 |
| మిర్చి సేలిరకం | రు. 600.00 |
| దొడ్డుది | రు. 520.00 |
| ఎనుపు కొమ్ములు | |
| పొట్టివి | రు. 530.00 |
| ఉల్లిపాయలు | రు. 80.00 |
| దనియాలు | రు. 430.00 |
| దింతపండు | రు. 750.00 |
| బెల్లం | |
| నిజామాబాదు రకం | రు. 170.00 |
| అనకాపల్లి రకం | రు. 245.00 |
| 10 కిలోం బారగాయల ధరలు: | |
| హిప్పాంగంజి | |
| బంగాళాదుంపలు | రు. 12.00 |
| టమాటోలు | రు. 8.00 |
| బెండికాయలు | రు. 15.00 |
| వంకాయలు | రు. 8.00 |
| పచ్చిమిర్చి | రు. 15.00 |
| పట్టి మండీ: | |
| బంగాళాదుంపలు | రు. 13.00 |
| టమాటోలు | రు. 7.00 |
| వంకాయలు | రు. 4.00 |
| పచ్చిమిర్చి | రు. 18.00 |
| బెండికాయలు | రు. 18.00 |
| మీర్చాలం మండీ: | |
| బంగాళా దుంపలు | రు. 12.00 |
| టమాటోలు | రు. 10.00 |
| బెండికాయలు | రు 15.00 |
| వంకాయలు | రు. 5.00 |
| పచ్చిమిర్చి | రు 15.00 |
| పళ్ళమార్కెట్‌లో ధరలు: | |
| పచ్చపిలిరటిపళ్ళు గెల | రు. 25.00 |
| అపిరి | |
| రాయలీ డెలీషియస్ | రు. 140.00 |
| మహారాజ | రు. 70.00 |
| ఢాకా కె.జి.లబాబ్‌షాహి గు. | 3.50 |
| కీడబాక్ | రు. 9.00 |

# వరలక్ష్మి హత్య కేసులో కొత్త మలుపు: 47 హత్యలతో సంబంధంకలవారసునిఅరెస్టు

ఆదిలాబాదు, జనవరి 29:

ఆదిలాబాద్ పట్టణంలో యువతుల సంచలనాన్ని సృష్టించిన కళాశాల విద్యార్థిని కుమారి వరలక్ష్మి హత్య కేసులో నేరస్తుని అనుమతి తెలిసికొనడంలో పోలీస్ సూపరింటెండెంటు శ్రీ అబ్దుల్ రహీం కృతకృత్యులయ్యారు. ఈ హత్య సంబంధంగా షేక్ షరీఫుద్దీన్ అనే వ్యక్తిని మొన్న నిర్మల్‌లో అరెస్టు చేసి నిన్న కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు పంపారు.

మృతురాలి దేహాన్ని ఆదిలాబాదు గెస్టు హౌస్ సమీపంలో రోడ్డుపక్కన కనుగొన్నారు. శవ పరీక్షలో గొంతుపై అతిస్వల్ప గాయం తప్ప దేహంపై ఎలాంటి గాయాలు లేవని తెలింది. ఇందువల్ల గొంతు నులిమి చంపబడినట్లు అనుమానించబడ్డది. మృతురాలి సూట్ కేసులో దొరికిన ప్రేమలేఖలు, ఫోటోలను బట్టి ప్రేమ వ్యవహారంలో ఆమె హత్య చేయబడి ఉండవచ్చునని పోలీసులు తొలుత భావించారు. కాని ఇందుకు కడ్డంగా ఇప్పుడు కొన్ని విషయాలు తెలిశాయి.

రాష్ట్రంలోని ఏడు జిల్లాలలో 47 హత్య కేసులలో ప్రత్యక్ష సంబంధాలు కలిగి, వివిధ పేర్లతో చలామణి అవుతున్న షేక్ షరీఫుద్దీన్ నల్గొండ జిల్లా కుంటుకుర్తికి చెందిన వ్యక్తి కుమారి వరలక్ష్మిని హత్య చేశాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈతడు నలీమ్, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జాన్, రామ్‌రెడ్డి, కృష్ణప్రసాద్, మల్లేష్ మొదలయిన పేరలతో వ్యవహరించే వాడట. కొన్ని మాసాల క్రితం కోరుట్లలో ఆర్.టి.సి. లో కూడా ఉద్యోగం చేశాడట. ఈతడు వరలక్ష్మితో పాటు నిర్మల్ నుంచి ఆదిలాబాదుకు వచ్చి,

షేక్ షరీఫుద్దీన్

ఫైర్ స్టేషన్ వద్ద బస్సు దిగి ఆమెతో పాటు నడుస్తూ, ఆమెను అనుభవించాలని కోరగా ఆమె తీవ్రంగా ప్రతిఘటించడంతో, ఆమె ద్వారా తన కథ బయట పడుతుందని భయపడి, తన పాత నేర జీవిత బండారం బద్దలు కాగలదన్న అనుమానంతో కణాల్లో వరలక్ష్మిని అంతం చేయడం ఒక్కటే మార్గంగా నిర్ణయించి, చీర కొంగును గొంతుచుట్టు చుట్టి, ఆమెను పైకెత్తి, గొంతు నులిమి రోడ్డు ప్రక్క పొదలలో పడవేసి, తక్షణం బస్టాండ్‌కు పోయి హనుమకొండ బస్‌లో నిర్మల్ చేరాడని పోలీసులు అంటున్నారు. ఆ మరునాటి నుంచి పత్రికలు చదువుతూ, వరలక్ష్మి హత్యకు ప్రేమవ్యవహారాలే కారణమన్న వార్తలో, తనకు ఎలాంటి దోకాలేదన్న ధీమాతో వ్యవహరిస్తుండగా పోలీసులు కనుగొన్నారు. ఈతడు ఎస్. ఎస్. సి. వరకు చదివి. మొదట పోస్టాఫీసులోచప్పే మనీఆర్డర్లను కొట్టివేస్తూ ఉండేవాడట. ఇలాంటి నేరాలతోయితనిలో నేరప్రవృత్తి పెరిగింది. గతంలో మోటారు వాహనాల దొంగతనాలు, నగలు, డబ్బు, మానభంగాల కేసులలో వివిధ పేర్లతో కేసులు అనుభవిస్తూ తప్పించుకుంటూ, తిరిగి పట్టుబడుతూ ఉన్నాడట. తనపైనున్న కేసులు ఆరోపణలు, హత్యానేరం, కాను చేసినవేనని ఈతడు ఒప్పుకున్నాడట కూడా.

ఈ కేసులో హంతకుడుగా అనుమానించబడే వ్యక్తిని పోలీసులు స్వల్ప వ్యవధిలో పట్టుకున్నారు. జిల్లా సూపరింటెండెంట్ శ్రీ అబ్దుల్‌రహీం పర్యవేక్షణలో డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ శేషగిరిరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకట్రాంరెడ్డి, ఎస్. బి. సబ్ ఇన్స్పెక్టర్ శ్రీసుల్తాన్ కృషివల్ల యీఅరెస్టు జరిగింది. (కం)

# తెలుగు భాషా, సాహిత్యాల అభివృద్ధికి సాహిత్య అకాడమీ 25 ఏళ్ల అపూర్వ కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29:

రాష్ట్ర సాహిత్య అకాడమీకి రజతోత్సవ వార్షికోత్సవం జరుగుతోంది. రాష్ట్ర సాహిత్యాభివృద్ధికి సాహిత్య అకాడమీ 25 సంవత్సరాలు అవిరళ కృషి సాగించింది.

రాష్ట్రావతరణ తరవాత సాహిత్యాభివృద్ధికి అకాడమీ గణనీయమైన సేవ చేసింది. ఇదివరకు లేని సన్నయ్య, తిక్కన, నన్నెచోడుని పదప్రయోగకోశాలు, వృత్తిపదకోశాలు, కావ్య నవకోశాన్ని ప్రకటించింది. ప్రాచీనాంధ్ర చారిత్రక దూగోశాన్ని, ప్రాచీనాంధ్ర శాసనాలను ప్రకటించింది. అనితర దుర్లభమైన ప్రాచీన కావ్యాలను తిరిగి ముద్రించడానికి సిద్ధంగా వుంది. పరిశోధకులకోసం, పండితులకు, సాహిత్యాభిలాషులకు, ఆధునిక రచయితలకు, రచయితలకు అకాడమీ ప్రోత్సాహమిచ్చింది.

వృత్తిపదకోశాల్లో వడంగం, మేదరి కిల్లు సారాకోశాలు, 12, 13 శతాబ్దాలకు చెందిన శాసనాలు, ఆంధ్ర మహాభారత నిఘంటు ద్వితీయ సంపుటి తయారవుతున్నాయి. జానపద విజ్ఞానం (సం. డా. అర్వీ సుందరం), పోతన భాగవతం చతుర్థ ముద్రణ, ట్రాన్ ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు ముద్రణ దశలో ఉన్నాయి.

నన్నయ సంవత్సరాన్ని పురస్కరించుకొని నన్నయ భారతం లోని నల, యయాతి, దుష్యంత, సౌపర్ణ, ఉపాఖ్యానాలను ప్రసిద్ధ పండితులచే టీకాతాత్పర్య సహితంగా ప్రకటించడానికి ఈ ఏడు అకాడమీ పూనుకుంది. ఇనిగాక వర్ధయాగం, దుర్దుపమద్వార మొదలైన భారత కథాభాగాలు కూడ ప్రకటించాలనున్నాయి.

ఫిబ్రవరి చివరి వారంలో రచయితల మహాసభలు హైదరాబాదులో అకాడమీ ఏర్పాటు జరుగుతాయని, గుంటూరులో తెలుగు ముద్రణ సమస్యపై మార్చి నెలలో ప్రత్యేక సదస్సు జరుగుతుందని, తిరుపతిలో కూడా రజతోత్సవ సందర్భంగా ఒక ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేస్తున్నామని కార్యదర్శి డాక్టర్ ఇరివంటి కృష్ణమూర్తి తెలిపారు.

## సాహిత్య అకాడమీ అధ్యక్ష పదవికి ఒకే నామినేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 29:

రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్ష పదవికి నామినేషన్ల దాఖలుచేసే గడువు శనివారం సాయంకాలం 5 గంటలకు ముగిసింది. ఈ గడువులోపల అకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు నామినేషను ఒకటే నిలిచింది. ఆయన 30 వ తేదీ జరిగే కార్యవర్గ సమావేశంలో అకాడమీ అధ్యక్షులుగా సాధికార ప్రకటన వెలువడుతుంది.

ఈ పదవిలో ఇంతవరకు డా॥ దేవరకొండ గోపాలరెడ్డి 25 సంవత్సరాల 6నెలల పాటు ఉన్నారు.

## వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలు

నల్గొండ, జనవరి 29:

నల్గొండ జిల్లాలో వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలు ఫిబ్రవరి 2 నుండి 5 వరకు జరుగుతాయని జిల్లా సహకార అధికారి శ్రీ ఎం. రాజారావు తెలిపారు.

## తమిళనాడు ప్రభుత్వ సంస్థచే ఎలక్ట్రానిక్ వాచీలు

మద్రాసు, జనవరి 29:

"ఎల్కాట్" (ఎల్కాట్) జపాన్‌సాంకేతిక పరిజ్ఞానంతో డెజిటల్ ఎలక్ట్రానిక్ గడియారాలు తయారు చేస్తున్నది. వీటి ఖరీదుకూడా చవుకే. రు. 275 కే ఇవి లభిస్తాయి.

ఒక ప్రభుత్వరంగ సంస్థ దేశంలో డెజిటల్ ఎలక్ట్రానిక్ గడియారాలు తయారుచేయడం ఇదే ప్రథమం. "హి టా చీ" కంపెనీ సహకారం "ఎల్కాట్"కు లభించింది.

రెండేళ్లక్రితం తయారుచేసిన ఈ వాచీలను తమిళనాడులోని ఉత్తమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, ఉత్తమ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అందజేశారు.

"ఎల్కాట్" వాచీల బాటరీ 18నెలలు పనిచేస్తుంది. రోజుకు సెకండ్లకుమించి తేడారాదు. సాధారణ "ఎల్కాట్" వాచీ రు. 275 అవుతుంది. అలారం, స్టాప్ వాచీ, కాలెండర్‌వంటి ఇతర హంగులు వున్న గడియారాలు రు. 660 వరకూ వుంటాయని సంస్థ చేపట్టిన డైరెక్టర్ శ్రీ డి. శ్రీధరన్ చెప్పారు.

## అంబ్యులెన్స్ లోయలో జారిపడి నలుగురి మృతి

నాసిక్, జనవరి 29:

ధూలియాజిల్లా దడ్‌గామ్‌వ్యవసాయతీసమితికి చెందిన ఒక అంబ్యులెన్స్ ఈ సమితిలోని వీర్‌పూర్‌వద్ద ఒక లోయలోపడి ఒక నర్సు, డ్రైవరుతోసహా నలుగురు అక్కడికక్కడే మరణించారని, మరో 11 మంది గాయపడ్డారని పోలీసులు తెల్పారు.

దడ్‌గామ్‌లో కుటుంబ నియంత్రణ శిబిరంలో పాల్గొని మహాదాకు తిరిగి వస్తూండగా అంబ్యులెన్స్ ప్రమాదానికి లోనైందని పోలీసులు తెలియజేశారు.

గాయపడినవారిలో దడ్‌గామ్ పంచాయతీ సమితి బి. డి. ఓ. శ్రీ పద్ పీ కూడా ఉన్నారు.

## 9 మంది కార్మికుల సజీవ సమాధి

తిరువనేశ్వర్, జనవరి 28

కంజారి మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు డాం నిర్మాణ స్థలాలో తెగిపోయిన కాల్వ గండిని పూడ్చుచు న్నా పెద్దగా మట్టిపెడ్డలు పడిగుండి 9 మంది కార్మికులు సజీవ సమాధి అయ్యారు. తని పోయినవారిలో ముగ్గురు స్త్రీలు వున్నారు.

ఈ ప్రమాదంలో గాయపడిన మరో 11 మందిలో నలుగురిని అస్పత్రిలో చేర్చారు తక్కిన వారిని ప్రథమ చికిత్స చేసి పంపారు.

ఈ నెల 26 మధ్యాహ్నం కిలియోర్ జిల్లాలో ఈ ప్రమాదం సంభవించింది, అప్పుడు 60 మంది కూలీలు కాల్వ గండు పూడ్చుతున్నారు.

## గాంధీ చిత్రంపై నిరసన ప్రదర్శన

పికింగ్రాదాద్ కాలేజీల్లో చదువుతున్న తెలుగుదేశం విద్యార్థి విభాగం సభ్యులు ఈరోజు తరగతులు బహిష్కరించి, గాంధీ చిత్రంలో డా. అంబేద్కర్‌ను విస్మరించిందుకు నిరసనగా ఊరేగింపుగా ఊచిత్రం ప్రదర్శిస్తున్న సంగీత దియేటర్ వద్ద ప్రదర్శనను జరిపారు. ఊరేగింపుకు రాష్ట్రవిభాగం అధ్యక్షుడు శ్రీ వై. సత్యనారాయణ నాయకత్వం వహించారు.

## సభలు-సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 25 వ వార్షికోత్సవం సాయంకాలం 6 గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్ తిలక్ రోడ్. బహుమతి ప్రదానం-ప్రముఖ సంస్కృత విద్వాంసుని మహిళారత్నయిత్రికి సన్మానాలు.

★ ★ ★

సాయంకాలం 6 గంటలకు సుల్తాన్ బజార్‌లోనిగాంధీజ్ఞానమందిర్ మహాత్మా గాంధి ప్రార్థనసభ. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, డా. వెంపటి సూర్యనారాయణ అధ్యక్షులు.

★ ★ ★

బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సాయంకాలం 5.30 కు "పిటి పిక్" ప్రముఖ పండిత అవిష్కరణ, డా. జహీర్ అహ్మద్ ముఖ్యఅతిథి. అవిష్కరణ శ్రీ ఎ. ఆర్. టాడీ. అధ్యక్షులు: పౌర సమాదార డైరెక్టర్ శ్రీ ఎం. కె. ఆర్. వినాయక్.

★ ★ ★

టపీంద్రభారతిలో సాయంత్రం 6 గంటలకు కళాప్రియ వార్షికోత్సవం.

★ ★ ★

మెట్రోపాలిటన్ న్యాయ సలహా సంఘంవారు తమ సంస్థ ఆశయాలను ప్రజలకు వివరించేందుకు విద్యానగర్‌లోని ఆంధ్ర మహిళాసభలో సా. 4 గం. లకు బహిరంగ సభ ఏర్పాటుచేశారు.

★ ★ ★

సాయంత్రం 5.30 గంటలకు రాంకోఠీలోని మహిళాశాలయం ఆవరణలో తెలుగుదేశం స్త్రీవిభాగం సంతాప సభ జరుగుతుంది.

★ ★ ★

సాయంత్రం 7 గంటలకు ఇందిరా ప్రియదర్శిని, అడిటోరియంలో యువ కళాకారిణి సప్తమ వార్షికోత్సవం జరుగుతుంది.

# కేంద్ర మంత్రులు - శాఖలు

కేంద్రమంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అనంతరం మంత్రులశాఖలు ఈ క్రింది విధంగా వున్నాయి.

### మంత్రి మండలి సభ్యులు

శ్రీమతి గాంధీ: ప్రధాన మంత్రి: అణుశక్తి, అంతరిక్ష, శాస్త్ర సాంకేతిక శాఖలు.

శ్రీ ప్రణబ్ ముఖర్జీ: ఆర్థికశాఖ.

శ్రీ పి. వి. నరసింహారావు, విదేశాంగ శాఖ.

శ్రీ ఆర్. వెంకట్రామన్: రక్షణ శాఖ.

శ్రీ పి. సి. సేథీ: దేశీయాంగశాఖ.

శ్రీ పి. ఎం. స్టీఫెన్: రవాణా, నౌకాయానశాఖ.

శ్రీ ఎస్. బి. చవాన్: ప్రణాళికా శాఖ

శ్రీ పి. ఎ. సంగ్మా: వాణిజ్య, పరిశ్రమలు.

శ్రీ గుర్దీప్ సింగ్: పెట్రోలియం.

శ్రీమతి మొహిసినా కిద్వాయ్: ఆరోగ్యం, కుటుంబసంక్షేమం.

శ్రీ నిహార్ రంజన్ లస్కర్: దేశీయాంగశాఖ.

శ్రీ యోగేంద్ర మక్వానా: వ్యవసాయం.

శ్రీ ఆర్. సి. రాత్: రసాయనాలు, ఎరువులు.

శ్రీ జాఫర్ షరీఫ్: రైల్వేలు.

శ్రీ దలీప్‌సింగ్: పౌర విమానయానం.

శ్రీ ఎన్. టి. రామారావు: పరిశ్రమలు, ఉక్కు, గనులు.

శ్రీ ఎస్. డి. శిబారీ: పరిశ్రమలు, ఉక్కు, గనులు.

శ్రీ జగన్నాథ కౌశల్: న్యాయశాఖ, కంపెనీ వ్యవహారాలు.

శ్రీ వీరేంద్రపాటిల్: కార్మిక, పునరావాస శాఖలు.

శ్రీ పి. శంకరానంద్: ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం.

శ్రీ ఎ. పి. శర్మ: కమ్యూనికేషన్లు.

రావు బీరేంద్రసింగ్: వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి.

శ్రీ విజయభాస్కరరెడ్డి: పోర్టు ఫోలియో లేని మంత్రి.

శ్రీ పి. సి. సింగ్: వాణిజ్యం

శ్రీ బూటాసింగ్: పార్లమెంటరీ వ్యవహారాలు, క్రీడలు, అడవులు, గృహాలు, నిర్మాణాలు

### స్వతంత్రంగా శాఖలు నిర్వహించే సహాయ మంత్రులు

శ్రీమతి షీలాకౌల్: విద్య, సాంఘిక సంక్షేమం.

శ్రీ భగవత్ ఝా ఆజాద్: పౌర విమానయానం.

శ్రీ ఎన్. కె. పి. సాల్వే: సమాచార, ప్రసారశాఖలు.

శ్రీ కుర్షీద్ ఆలంఖాన్: విమాన యాత్రలు.

శ్రీ హరినాథ్ మిశ్రా: గ్రామీణాభివృద్ధి.

శ్రీ ఆర్. ఎస్. మీర్డా: పిటిపాడుదల

### సహాయ మంత్రులు

శ్రీ శివరాజ్ పాటిల్: అణుశక్తి, శాస్త్ర సాంకేతిక, అంతరిక్ష శాఖలు, ఎలక్ట్రానిక్స్, సాగరసంపద అభివృద్ధి శాఖ.

శ్రీ ఎ. ఏ. రహీం: విదేశాంగశాఖ.

శ్రీ పట్టాభి రామారావు: ఆర్థిక శాఖ.

శ్రీ హెచ్. కె. ఎల్. భగత్: గృహాలు, నిర్మాణాలు, పార్లమెంటరీ వ్యవహారాలు.

శ్రీ జడ్. ఆర్. అన్సారీ: రవాణా, నౌకాయాన శాఖలు.

శ్రీ గార్గి శంకర్ మిశ్రా: పెట్రోలియం.

శ్రీమతి మొహిసినా కిద్వాయ్: ఆరోగ్యం, కుటుంబసంక్షేమం.

శ్రీ నిహార్ రంజన్ లస్కర్: దేశీయాంగశాఖ.

శ్రీ యోగేంద్ర మక్వానా: వ్యవసాయం.

శ్రీ ఆర్. సి. రాత్: రసాయనాలు, ఎరువులు.

శ్రీ జాఫర్ షరీఫ్: రైల్వేలు.

శ్రీ దలీప్‌సింగ్: పౌర విమానయానం.

శ్రీ వీరభద్రసింగ్: పరిశ్రమలు.

శ్రీమతి రామ్‌దులారి సిన్‌హా: పరిశ్రమలు, ఉక్కు, గనులు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య: దేశీయాంగశాఖ.

శ్రీ వి. ఎస్. గాడ్గిల్: కమ్యూనికేషన్లు.

శ్రీ ఎస్. ఎం. కృష్ణ: పరిశ్రమలు.

శ్రీ కె. పి. సింగ్ దేవ్: రక్షణశాఖ

శ్రీ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్: వ్యవసాయం.

శ్రీ ధరమ్ వీర్: కార్మిక పునరావాస శాఖలు.

శ్రీ దం దళేశర్ దేవ్: ఇంధనం.

శ్రీ కల్పనాథరాయ్: పార్లమెంటరీ వ్యవహారాలు.

### ఉప మంత్రులు

శ్రీ మహమ్మద్ ఉస్మాన్ ఆరిఫ్: సివిల్ సరఫరాలు.

శ్రీ గుల్షానబీ ఆజాద్: న్యాయశాఖ, కంపెనీ వ్యవహారాలు.

శ్రీ అశోక్ పెలాట్: విమాన యాత్రలు.

కుమారి కుముద్‌బెన్ జోషి: ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం.

శ్రీ మల్లికార్జున్: పార్లమెంటరీ వ్యవహారాలు, సమాచార ప్రసార శాఖలు.

శ్రీ విజయ్ ఎన్. పాటిల్: కమ్యూనికేషన్లు.

శ్రీ జగన్నాథ పూజారీ: ఆర్థికశాఖ.

శ్రీ ఎం. ఎస్. సంజీవరావు: ఎలక్ట్రానిక్.

శ్రీ ఎ. ఎ. సంగ్మా: వాణిజ్యం.

శ్రీ దిగ్విజయ సింగ్: పరిసర వాతావరణం.

శ్రీ పి. కె. తుంగన్: విద్య, సాంస్కృతిక వ్యవహారాలు, సాంఘిక సంక్షేమం.

## తపాలా జీవిత భీమా బోనస్ రేట్లు హెచ్చింపు

న్యూఢిల్లీ, జనవరి 29:

తపాలా జీవిత భీమా పాలసీలకు బోనస్ రేటును పెంచారు. 1981 సం॥ మార్చి 31, 1982 సం॥ మార్చి 31 న అమల్లో వున్న పాలసీలకు ఇది వర్తిస్తుంది.

యావజ్జీవ పాలసీలకు వెయ్యికి ఏడాదికి బోనస్ రేటు రు. 44 చేశారు. గతంలో ఇది రు 40. ఎండోమెంట్ పాలసీలకు గతంలో రు. 31 బోనస్ వుండేది. అది రు 35 కి పెంచారు. 1978 సం॥ ఏప్రిల్ 1 నుండి 1981 సం॥ మార్చి 31 కాలానికి ఈ రేట్లు వర్తిస్తాయి.

## కాలిఫోర్నియా తుఫానులో 9 మంది మృతి

లాస్‌ఏంజిలస్, జనవరి 29:

కాలిఫోర్నియా తీరాన్ని గత గురువారం తాకిన తుఫానులో తొమ్మిది మంది మరణించారు. దాదాపు వెయ్యి గృహాలు ధ్వంసమయాయి. ఇరవై అడుగుల ఎత్తున కెరటాలు తీరాన్ని తాకినట్లు అధికారులు చెప్పారు.

కాలిఫోర్నియా తీరం హరికేన్ సదృశ తీరాలు. కొట్టివేతలు నివసించే ప్రాంతం. తుఫానువల్ల ఎక్కువగా నష్టపడింది పిరే.

ఇది గత వారంరోజుల్లో కాలిఫోర్నియా తీరాన్ని తాకిన రెండవ తుఫాను.

# జంట నగరాలలో సినిమాలు

**తెలుగు:**

కుంకుమతిలకం — సుదర్శన్ 70, అలంకార్, మీరా, కిష్కింధకాండ, శ్రీదేవి

మొనగాడు — సంధ్య-70, రాజ్యలక్ష్మి, పారడైజ్.

దేవత — శ్రీకృష్ణచిత్రమందిర్

పట్టుంపట్చిన పతివ్రతలు — స్వామి

కలవారిసంసారం — అప్సర

శేషి నెం. 1 — దిల్‌రాజ్

భార్యాభర్తలు — రామ్‌థియేటర్

ప్రళయ గర్జన — భారతరామ, మీరా దిలీప్, రాధిక, అంజలి, కోణార్క్, ప్రభాస్.

ప్రేమసిద్ధాంతం — రాజేశ్వర్, నెలవంక — సుదర్శన్ 35.

బెజవాడ బెబ్బులి — వెంకటరమణ, ప్రకాశ్

నిజంచెబితే నేరమా — సుభాష్

ఎమ్. ఎల్. ఎ. ఏడుకొండలు — రామకృష్ణ 35, పద్మావతి చేస్-70.

మనిషికో తర్కత — వెంకటేశ్-70.

బలిదానం — జనంత్

త్రిశూలం — శాంతి బాలాజీ

తుఫాను — సంధ్య-35.

తరంగిణి — సంగం

యువరాజు — నోబుల్

స్వయంవరం — సాగర్ టాకీస్

పాలు నీరు — శ్రీలక్ష్మి టాకీస్

గోల్కొండ అబ్బులు — సత్యం 70

గోరింటాకు — జగత్ టాకీస్

గజదొంగ — దీపక్‌మహల్

నవోదయం — శారద

**హిందీ:**

మంగల్‌పాండే - జమ్మద్, సదాశ్, అశా, అంబ, గోకుల్, తిరుమల, శ్యామ్, రాజాదిలీప్

అన్ — సప్న 35

లావారిస్ — మిథుల్

ఓడ్ అక్షర్ కేసేదో — నరహిన్ 70, సూరజ్, అల్కా

అమరీక్ — లత

జమీర్ — జయాటాకీస్

గీతా మేరా నామ్ — మనోహర్

కమ్మకష్ — వాణి

త్రిశూల్ — శ్రీరమణ 70

కిర్రీకిర్రీ — ఆనంద్

అభిమాన్ — సైగ్రేలైన్

దో అంజానే — మినిసాలెస్

రామ్ బలరామ్ — కమల్

హత్‌కడీ — కలన

వక్ — అశోక్

షాలిమార్ — దిలీప్‌సాద్

ఇక్ దీర్-కా-బాదాషా — విక్రాంతి.

డిస్కోడాన్సర్ — వరమేశ్వరి 35,

బిదాత — రామకృష్ణ 70, మంజు.

శక్తి — ప్రభాత్-35

నికా — సంతోష్ 70

సపక్ హాలాల్ — మహేశ్వరి

ఓ కౌన్ థీ — సుధా 35

ధన్‌వాన్ — సుధా, దీప్తి

జై సంతోషిమా — యశోదర

**ఇంగ్లీషు:**

గాంధీ — వంగీత్ 70

డిలవ్‌లఫ్‌బిపోర్‌దా — పైర్లింగ్

గాల

# ఎన్టీఆర్ ఆరోపణలు: పెండేకంటి ఖండన

న్యూఢిల్లీ, జనవరి 29:

పాదిరికుప్పం సంఘటనలవంటి సంఘటనలు ఎప్పుడు ఎక్కడ జరిగినా అది ప్రధాని దృష్టికి తీసుకొని రాబడినప్పుడు, బాధితులకు ప్రధాని సహాయనిధి నుండి సహాయం అందచేయటం మామూలుగా జరిగే పనియేనని బహుశ: ఈ విషయం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి తెలియక పోవచ్చని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య అన్నారు.

తమ పాదిరికుప్పం పర్యటనను గురించి శ్రీ ఎన్. టి. రామారావు అన్నట్లుగా కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు తమ దృష్టికి తీసుకొని రాబడ్డాయని ఆయన వ్యాఖ్యలు దురదృష్టకరమైనవి అనవసరమైనవి అని శ్రీ వెంకటసుబ్బయ్య అన్నారు. "నేను పాదిరికుప్పం వెళ్ళినప్పుడు ఇద్దరు సమితి అధ్యక్షులు మరి కొందరు హరిజనులను హైరానపెట్టవలసిందిగా జిల్లా అధికారి పైకి వత్తిడి తెస్తున్నారని ఫిర్యాదు చేశారు.

పాదిరికుప్పంలోనే కాక ఆ ప్రాంతమంతటా ప్రజలు భయపడుతున్నారని చెప్పారు. అనేక అరెస్టులు జరిగినట్లు తెలియ చేశారు. వరిపాలనా వ్యవస్థ నిష్పాక్షికంగా వ్యవహరించగలదని శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలన్నిటిని జిల్లా అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా తీసుకోగలరని అనిపిస్తున్నానని నేను వారికి చెప్పాను" అని శ్రీ వెంకటసుబ్బయ్య అన్నారు.

## యువతి, శిశువు హత్య: ఒక వ్యక్తి అరెస్టు

నూజివీడు, జనవరి 29:

తిరువూరుకు చెందిన ఒక యువతి ఒక శిశువు అనుమానాస్పదమైన పరిస్థితులలో మరణించారు. వీరి శవాలు శనివంలోని పోతిరెడ్డి పల్లి గ్రామమ్లో ఒక బావిలో కనబడ్డాయి. వీరి మృతి సందర్భంలో పోలీసులు ఇక్కడ ఒక యువకుని అరెస్టు చేసినట్లు పోలీసు ఎస్.ఐ. శ్రీ ఎ. వి. సుబ్బారావు తెలిపారు.

ఈ వ్యక్తి వీరిని హత్య చేసి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. కట్నం విషయమై వచ్చిన పేచీయే ఈ హత్యలకు కారణమని భావించబడుతున్నది. దర్యాప్తు జరుగుతున్నది.

## భూమికి దిగివస్తున్న అణుధూళి సామగ్రి విభాగం

వాషింగ్టన్, జనవరి 29

సోవియట్ ఉపగ్రహంలోని అణుధూళి గల సామగ్రి శకలాలు భూమికి చేరువగా దొర్లుకుంటూ వస్తున్నాయి. బహుశ: అవి పేలిపోయి పడవచ్చు. పరిభ్రమిస్తున్న ఉపగ్రహభాగం కొన్ని వందల కిగ్రా. బరువు వుంటుంది. అందులో 49 కిగ్రా. అణు ఇంధనం వున్నది. అది వచ్చేనెల 6-10 తేదీల మధ్య వాతావరణమండలంలోనుంచి ప్రవేశం చేయవచ్చని పెంటగాన్ అధికారులు సూచించారు. సోవియట్ యూనియన్ ఈ ఉపగ్రహ శకలాలు భూమిని సమీపిస్తున్న సంగతి ముందుగా చెప్పినందుకు ఇంగ్లండులో కెటరింగ్ వద్ద అమెచ్యూర్ ఉపగ్రహ పరిశీలకుడు జిపరీ పెర్రీ హర్షించారు.

## రాష్ట్రంలో అసెంబ్లీ ఉపఎన్నికలకు ఇం. కాం. అభ్యర్థులు

న్యూఢిల్లీ, జనవరి 29:

ఆంధ్రప్రదేశ్, కర్నాటక అసెంబ్లీకి జరిగే ఉపఎన్నికలలో పార్టీ అభ్యర్థుల పేర్లు ఖరారు చేయడానికి ఇం కాం పార్లమెంటరీ బోర్డు ఈనెల 28, 29 తేదీలలో సమావేశమవుతున్నది.

పార్టీ పార్లమెంటరీబోర్డు జరిపిన సమావేశంలో యు. పి. కౌన్సిల్ ఎన్నికలకు, మహారాష్ట్ర అసెంబ్లీ ఉప ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించింది.

## రాజకీయాల్లో చేరడం లేదు: అమితాబ్ ప్రకటన

మద్రాసు, జనవరి 29:

తాను రాజకీయాలలో ప్రవేశించబోతున్నట్టు వచ్చిన వార్తలు పట్టి పడంతులని హిందీ చలనచిత్ర నటుడు శ్రీ అమితాబ్ బచ్చన్ విలేకరులకు చెప్పారు. "శ్రీమతి గాంధీ కుటుంబపై హితుడిని కావడం నేరమూ కాదు. రాజకీయాలలో చేరితిరాలని దాని అర్థమూ కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు.

12 యువజన సంస్థలు కలసి ఇక్కడ నిర్వహిస్తున్న అంతర్జాతీయ యువ జనోత్సవాన్ని శ్రీ అమితాబ్ గురువారం ప్రారంభించారు.

## బస్సు-లారీ ప్రమాదం

సూర్యాపేట, జనవరి 29:

ఇక్కడికు 20 కిలోమీటర్ల దూరంలోని నక్రేకల్ సమీపంలో ఈ నెల 25న అర్ధరాత్రి ఆర్.టి.సి. ఎయిర్ కండిషన్ బస్సును లారీ ఢీ కొన్నది.

బస్సు డ్రైవరు దాకవత్యం వల్ల ప్రయాణీకులకు ఎలాంటి గాయాలు తగలలేదు. బస్సు కొంత భాగం దెబ్బతిన్నది.

లారీ డ్రైవరు తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని నక్రేకల్ ఆస్పత్రిలో చేర్చారు.

నక్రేకల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు.

సూర్యాపేట డిపో మేనేజరు శ్రీ టి. మదన్, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ భాజా నసీరుద్దీన్ ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించారు.

"నీలం అప్లయన్సెస్" వారి ఆఫ-టేక్ స్కీము విజేతలకు అవార్డుల ప్రదానోత్సవంలో డీలర్ల నుద్దేశించి ప్రసంగిస్తున్న శ్రీ ప్రఫుల్ ధారోడ్ (మహావీర్ ఎంటర్ ప్రైజెస్) కూర్చున్నవారిలో నీలం అప్లయన్సెస్ సంస్థ అధినేతలు మరియు డిస్ట్రిబ్యూటర్లు వున్నారు.

# రు. 55 లక్షల ఆహారదాన్యాలు స్వాధీనం

హైదరాబాదు, జనవరి 29:

గత వారంలో పౌర సరఫరాల శాఖ నిఘా విభాగంవారు జరిపిన ఈ దాడులలో రు. 55.40 లక్షల విలువ చేసే ఆహార ధాన్యాలను, అనేక వాహనాలను స్వాధీనపరచుకున్నారు. నిఘా విభాగానికిచ్చిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాయకత్వంలో జరిగిన ఈ దాడులలో ఒక ఐ. పి. ఎస్. అధికారి, ఒక ఐ.పి.ఎస్. అధికారి కూడా పాల్గొన్నారు. వీరు నెల్లూరుజిల్లా పరిహద్దులలో సక్రమమైన పర్మిట్లు లేకుండా ధాన్యం, బియ్యాన్ని తీసుకువెళుతున్న ఆరు లారీలనుపెంటాడి స్వాధీనపరచుకున్నారు. ఈస్వాధీనపరచుకున్న బియ్యం ధాన్యం విలువ రూ. 10.50 లక్షలు. ఈ కేసులన్నింటినీ పౌర సరఫరాలశాఖ నిఘావిభాగంవారు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ముందు నమోదు చేశారు.

ఈ దాడులలో స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని హైదరాబాదు, సికింద్రాబాదు అంటనగరాలలోని చౌక దుకాణాల ద్వారా వినియోగదారులకు అమ్ముబడు.

రాష్ట్రంలో అనేక ఇతర చోట్ల ఎంతో చాకచక్యంతో, నేర్పుతో చేసిన దాడులలో మొత్తం 20 కేసులు నమోదు చేశారు. ఇవన్నీ రాష్ట్రం బయటకు బియ్యం, ధాన్యం దొంగ రవాణాకు సంబంధించినవి. ఈ సందర్భంగా 38 మంది వ్యక్తులను అరెస్టుచేశారు. 3075 క్వింటాళ్ళ ధాన్యాన్ని, 1539 క్వింటాళ్ళ బియ్యాన్ని, దొంగ రవాణా చేస్తున్న 21 లారీలను, 3 బస్సులను స్వాధీనపరచుకున్నారు. స్వాధీనపర్చుకున్న బియ్యం ధాన్యం విలువ రు. 47.77 లక్షల వరకు ఉంటుంది.

అనుమతి లేకుండా బియ్యాన్ని విలువ చేసినందుకు, అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నందుకు అనేక బియ్యం మిల్లులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నారు. రు. 3.61 లక్షల విలువ చేసే 3093 క్వింటాళ్ల ధాన్యాన్ని, 213 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపర్చుకున్నారు.

అంట నగరాలలో చౌక దుకాణాల కోసం కేటాయించిన 58 క్వింటాళ్ల గోధుమలను బ్లాకు మార్కెట్టుకు తరలిస్తున్న ఒక అసక్తికరమైన కేసును నిఘా విభాగంవారు పట్టుకున్నారు.

రాష్ట్రంలో దొంగరవాణాను, అక్రమ నిల్వలను అరికట్టి సరసమైన ధరలకు నిత్యావస్తువులను ప్రజలకు అందుబాటులో ఉంచేలా చూడాలని ప్రభుత్వ విధానానికి అనువుగా ఈ దాడులు కొనసాగుతాయని ఒక అధికార ప్రతినిధి తెలియజేశారు.

## చక్రాలపై న్యాయస్థానం

శ్రీకాకుళం, జనవరి 29: జగన్నాథ రథ చక్రాలే వచ్చేస్తున్నాయనీ, బాధాసర్పదుష్టులు బాధ పడనవసరం లేదనీ, మహాకవి శ్రీశ్రీ పూరడించారు మహా ప్రస్థానంలో. దాని సంగతి ఎలావున్నా దళిత వర్గాలకు న్యాయ సహాయం చేయడానికి శ్రీకాకుళం జిల్లాలో చక్రాలపై న్యాయస్థానం కదిలి రాబోతున్నది.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన ప్రజలకు సంబంధించిన కేసులను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన సంచార న్యాయ స్థానంకు ఈనెల 31వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. రామారావు ప్రారంభోత్సవం చేస్తారని శ్రీకాకుళం జిల్లా జడ్జి శ్రీ కె. పద్మనాభ గౌడ్ తెలిపారు.

న్యాయ స్థానాన్ని దళిత వర్గాల తలవాకిటికి తీసుకుపోయే వినూత్న ప్రక్రియ ఇదిఅని ఆయన అన్నారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన వారిపై జరిగే అత్యాచారాలకు సంబంధించిన కేసులను ఈ సంచార న్యాయ స్థానం నిర్వహించే జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆయా సంఘటనలు జరిగిన గ్రామాలలోని పరిష్కరిస్తారని జడ్జి శ్రీ పద్మనాభ గౌడ్ చెప్పారు.

వచ్చే సోమవారం నాడు ఉదయం 11 గంటలకు ఈ సంచార న్యాయస్థానం శ్రీకాకుళంలో ప్రారంభిస్తారు (క.)

## రాష్ట్ర సత్వరాభివృద్ధికి చేయూత: ప్రజలకు గవర్నర్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక వార్తాప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 29:

రాష్ట్ర సత్వరాభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం ప్రజలకు ఉద్బోధించారు.

రిపబ్లిక్‌డే సైనిక వందనం స్వీకరించిన తర్వాత సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్సులో ప్రసంగిస్తు సమాజంలోని వివిధ సమస్యలకు ప్రజల విశ్వాస సహకారంతోనే పరిష్కారం కనుగొనగలమని గవర్నర్ అన్నారు.

సమాఖ్యరాజ్యాంగంలో రాష్ట్రాలు శరీరంలోని విభిన్న అంగాల వంటివి. వాటి సౌష్టవ ప్రగతే జాతి సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుంది. అందుకే దాని కనుగుణంగా రాష్ట్రంలో స్వల్పమైన సమర్థవంతమైనపాలన కొత్త ప్రభుత్వం ఏర్పాటుచేయ పూనుకున్నది" అని ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రగతిశీల పథకాల అమలు బాధ్యత అధికార యంత్రాంగం మీదే కాకుండా, ఆపథకాల వల్ల ప్రయోజనం పొందే ప్రజలమీదకూడావుందని ఆయన చెప్పారు.

బలహీనవర్గాలు, దళితులకు అభివృద్ధికి తప్పనిచేస్తూ సమాజ సమానాభివృద్ధికి దోహదం చేయాలని కోరారు.

## రిపబ్లిక్ ఉత్సవంలో మహారాష్ట్ర వాహనానికి ప్రథమస్థానం

న్యూఢిల్లీ, జనవరి 29:

రిపబ్లిక్ దినోత్సవనాడు ఢిల్లీలో ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల వాహనాలలో మహారాష్ట్రకు చెందిన "బైల్‌పోలా" అనేవాహనం అత్యుత్తమమైందిగా పరిశీలకుల బృందం ఒకటి ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ఉత్తరప్రదేశ్ ప్రదర్శించిన వాహనం రెండవదిగా ఎంపిక అయింది. 1857 నాటి బేగం హజరత్ మహల్ రూపంలో ఆ వాహనాన్ని అలంకరించారు.

కేంద్ర పి. డబ్ల్యు. డి, వారి తోటం పెంపకం విభాగం ప్రదర్శించిన పక్షులు, జంతువులు, పూలకు సంబంధించిన వాహనం మూడవస్థానం సంపాదించింది. అధికార ప్రకటన ఒకటి ఈ సంగతి తెలియచేసింది.

# ఇబ్రహీంపూర్ ఘర్షణ: ఎస్. పి. వివరణ

సిద్దిపేట, జనవరి 29:

సిద్దిపేటతాలూకా ఇబ్రహీంపూర్‌లో జరిగిన ఘర్షణపై రాష్ట్ర యువజన కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీ వి. హనుమంతరావు చేసిన ఆరోపణను మెదక్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ అరవిందరావు పత్రికా విలేకరులతో ప్రస్తావించి ఖండించారు. దుబ్బాక సమితి అధ్యక్షులు శ్రీ మన్నే సాయులు ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపూర్ గ్రామానికి వెళ్లినప్పుడు నాల్గురుపట్టే దాడులకు చెందిన భూమిని దున్నుకొని సాగుచేసుకొమ్మని హరిజనులను రెచ్చగొట్టినాడని అ హరిజనులు పట్టాదారులయిన శ్రీయుతులు కంటం రామయ్య (హరిజన్), ఎడుకపల్లి మల్లయ్య (కుర్మ) మంగలి నర్సయ్య-సిద్దారెడ్డి భూములను దున్నుకొన్నారని శ్రీ అరవిందరావు తెలిపారు. సిద్దిపేట తహసిల్‌దారు చేసిన ఫిర్యాదుపై వారిపై కేసు రిజిష్టరు చేసినామని కాని మాబీమంతి శ్రీ హనుమంతరావు చెప్పినట్లు ఎవరిని అరెస్టు చేయలేదని ఆయన తెలిపారు.

సంక్రాంతి రోజున కొందరు హరిజనులు తెలుగుదేశానికి ఓటు వేసిన హరిజనుడయిన శ్రీ కంటం రాజయ్య ఇంటిపై దాడిచేయగా ఆదే దారినుండి వస్తున్న శ్రీ మధుసూదనరెడ్డి జోక్యం కల్పించుకోగా అతనిని కూడా కొట్టినారని శ్రీ ఎస్. పి. తెలిపారు. హరిజన ఇండ్ల ప్రక్కనగల రెడ్డి కులస్థులు మధుసూదనరెడ్డికి మద్దతుగా అండగా నిలువగా హరిజనులు ఆ పై కూడా రాళ్లు విసిరినారని ఇరువర్గాలవారు రాళ్లు విసురుకోగా ఇరువర్గాలవారికి స్వల్పగాయాలు తగిలినవని, ఇద్దరు హరిజనులను ఆస్పత్రిలో చేర్చినామని శ్రీ అరవిందరావు అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెసు (ఐ) అధ్యక్షులు శ్రీ హనుమంతరావు ఇబ్రహీంపూర్ గ్రామాన్ని సందర్శించినప్పుడు హరిజనులను ఓదార్చుతూ వారికి డబ్బులు ఇచ్చి ఎవరయినా వచ్చి అడిగితే తెలుగుదేశం కార్యకర్తలు కొట్టినారని చెప్పమని చెప్పినాడని హరిజనులు వాంగ్మూలాలలో చెప్పినట్లు మెదక్ జిల్లా ఎస్. పి. శ్రీ అరవిందరావు తెలిపారు. ఈ ఘర్షణ సందర్భంలో ఇరువర్గాలకు చెందిన వారిని అరెస్టు చేసినట్లు ఎలాంటి పక్షపాత వైఖరిని పోలీసువాడు వహించలేదని శ్రీ అరవిందరావు పత్రికా విలేకరులకు తెలిపారు.

బెర్లిన్, జనవరి 29

పోలెండునుంచి వచ్చిన బెర్లిన్‌కు ఒక విమానాన్ని ఇద్దరు పోలెండు జాతీయులు మళ్ళించుకువచ్చారు. ఇది "హైజాక్" అని పోలీసులు వర్ణించారు. అనుమతి లేకుండా దిగిందని అమెరికా సైన్యం తెలిపింది. ఆ ఇద్దరితోపాటు ఒక మెకానిక్ కూడా వచ్చారు. మగ్గురినీ అమెరికా సైనిక పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. అమెరికావిమాన స్థావరం "టెంప్లీ" వద్ద ఇది జరిగింది.


నేడే చూడండి నేడే చూడండి

నేడు 4 ఆటలు

గమనిక: "సుదర్శన్ 70 ఎం ఎం" థియేటర్లో ఫిబ్రవరి 3వ తేదీ గురువారం వరకు రోజూ 4 ఆటలు ప్రదర్శించబడును.

సుదర్శన్ 70 ఎంఎంలో (సినిమాస్కోప్ & స్టీరియో సౌండ్‌పై చూపబడును)

సుదర్శన్ 70 ఎంఎం — ఏ/సి—హైదరాబాదు — 11.00 2.30 6.00 9.00
శీష్ మహల్ — ఆమీర్‌పేట ఏ/సి—చిలకలగూడ — 11.45 3.00 6.30 9.30
శ్రీదేవి
మీరా — ఏ/సి—కైరతాబాదు — 11.00 2.00 5.45 8.45
అలంకార్ — ఏ/సి—సికింద్రాబాదు
కాకతీయ 35ఎంఎం — ఏ/సి—వరంగల్
అశోక్ — హనుమకొండ
రాజరాజేంద్ర — రాజమండ్రి
శ్రీనివాస — రామచంద్రాపురం

అడ్వాన్సు బుకింగ్: ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును.

నైజాం: శ్రీ కౌముదీ ఫిల్మ్స్

సూపర్ హిట్ ఆఫ్ 1983

విజయవంతమయిన 23వ సంయుక్త వారం

రోజు 3 ఆటలు

దేవి 70 ఎంఎం థియేటర్‌లో ప్రదర్శించబడిన చిత్రాలలో అన్నింటికన్నా అత్యధిక హౌస్‌ఫుల్ కలెక్షన్‌లతో ప్రదర్శించబడుతూ నేటి వరకూ రికార్డు సృష్టించి రోజు రోజుకూ ప్రజాదరణ పొందుతున్న చిత్రం.

కలువ పాములో కాలువ వుండదు. కాలువ పైన వంతెన వుండదు. అంతా కాలాపైనే. వంతెన కట్టడానికి శాంక్షనైన రెండు లక్షలు మాత్రం మనీజుబిల్లో పడతాయి

రామకృష్ణ 35ఎంఎం — ఏ/సి—హైదరాబాద్ — 2.15
దేవి 70ఎంఎం — ఏ/సి—హైదరాబాద్ — 6.00 9.00
పద్మావతి 35 ఎంఎం — ఏ/సి—హైదరాబాద్ — 2.45 6.45 9.45
రాజేశ్వర్
కృష్ణ కళామందిర్
సికింద్రాబాదు (ఉ. 10 గంటల ఆటలు)
వరంగల్
శ్రీనివాస — మిర్యాలగూడ
నటరాజ్ — విజయవాడ
రాధిక — వరంగల్
వినోదా — ఖమ్మం
రోజూ ఉ. 10-30గం.లకు (ఉ. 10-30 గం.లకు)

అడ్వాన్సు బుకింగ్:- ప్రతి ఆటకు ఒక గంట ముందుగా యివ్వబడును.
— నైజాం: శ్రీ లింగరాజు పిక్చర్స్.

VIKRAM SEEMA JAYAMALINI IN
A Super Musical Hit
జవానీ ఖూన్
A
MADAN MOVIES
JAWANI KA KHOON
COLOR
SCREEN PLAY & DIRECTION DORAI
PRODUCED BY MADAN LAL
SHANKAR-GANESH
ఆంధ్ర, సీడెడ్:- శ్రీ మల్లికార్జున ఫిలింస్, విజయవాడ
ఫోన్: 75594

నువ్వుల మాటలా? రువ్వల మూటలా?

ఫిబ్రవరి 4 ఉదయం ఆటతో విడుదల!
మహిజా ఫిలిమ్స్
ముద్దుల మొగుడు
నిర్మాత: సి.హెచ్.ప్రకాశరావు దర్శకత్వం: కె.యస్.ప్రకాశరావు
సంగీతం: యస్.రాజేశ్వరరావు
కెమెరా: నవకాంత్
రచన: ఆత్రేయ
కూర్పు: వేమూరి రవి
శోభన్స్

VEEKAY